


https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 232 | కర్నూలు | శనివారం, 6 జనవరి 2024 SREECHAKRA TELUGU DAILY పేజీలు 12 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

## దిల్‌బాగ్ సింగ్ ఇంట్లో
# నోట్ల కట్టలు

మద్యం బాటిళ్లు, బంగారం వెండి స్వాధీనం





**చండీగఢ్, జనవరి5(శ్రీచక్ర) :**

అక్రమ మైనింగ్ కేసులో హరియాణా నేత దిల్‌బాగ్ సింగ్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జరిపిన సోదాల్లో కోట్ల రూపాయల నగదు బయటపడింది. విదేశాల్లో తయారైన తుపాకులు, 100 మద్యం బాటిళ్లు, కేజీల కొద్ది బంగారం, వెండిని అధికారులు గుర్తించారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దిల్‌బాగ్ సింగ్, ఆయన అనుచరులకు చెందిన ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. గురువారం ఉదయం మొదలైన ఈ తనిఖీలు శుక్రవారం కూడా కొనసాగాయి. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ నేత దిల్‌బాగ్ సింగ్‌తో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేందర్ పన్వార్‌పై కూడా ఈడీ దృష్టి సారించింది. మనీలాండరింగ్ చట్టం కింద సోనిపత్, మొహాలీ, ఫరీదాబాద్, చండీగఢ్, కర్నాల్, యమునా నగర్‌లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరుగుతున్నాయి. యమునానగర్ దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మైనింగ్‌పై జాతీయ హరిత ట్రైబ్యునల్ నిషేధం విధించిన తర్వాత కూడా ఆ తరహా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వీరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పలు కేసులు నమోదు కాగా.. ఈడీ మనీలాండరింగ్ కింద దర్యాప్తు ప్రారంభించింది. అక్రమ మైనింగ్‌కు సంబంధించిన దస్త్రాలను ఈడీ పరిశీలిస్తోంది. ఈ దాడుల్లో అనేక కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు వార్తలు వచ్చినప్పటికీ.. వాటిపై ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేదు. సింగ్.. యమునానగర్ మాజీ ఎమ్మెల్యే కాగా.. పన్వార్ సోనిపత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# ఏపీని 30 ఏళ్లు వెనక్కి నెట్టిన జగన్



- సైకో పాలన పోయి..సైకిల్ రావాలి
- చీమకుర్తి గ్రానైట్‌ను దోచేశారు
- పది ఇచ్చి..వంద దోచేస్తున్నారు కనిగిరి వాసులు వలసలు పోతున్నా పట్టింపు లేదు
- కనిగిరి నుంచి శంఖారావం పూరించిన చంద్రబాబు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏపీని మరో 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘాటు విమర్శలు చేశారు. తన దివాళాకోరు విధానాలతో ఎపిని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. శుక్రవారం నాడు కనిగిరిలో సమర శంఖారావం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సభకు టీడీపీ, జనసేన శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని కనిగిరి నుంచి చంద్రబాబు ప్రారంభించారు. - ఒంగోలు, శ్రీచక్ర

2

## విశాఖలో నిజం గెలవాలి కార్యక్రమం

- బాధిత కుటుంబాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం

**విశాఖపట్నం, జనవరి5(శ్రీచక్ర) :**



విశాఖలో నిజం గెలవాలి కార్యక్రమం కొనసాగుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ నేపథ్యంలో మనస్థాపంతో మృతి చెందిన కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తున్నారు. బాధిత కుటుంబాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నారు. విశాఖ జిల్లాలో ఏడుగురు టీడీపీ కార్యకర్తలు చనిపోయారు. వారిలో ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు తాటిచెట్ల పాలెంలో టీడీపీ కార్యకర్త కనకరాజు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో మనస్తాపంతో కనకరాజు మృతి చెందారు. భువనేశ్వరి వెంట మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, టీడీపీ విశాఖ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు వంగలపూడి అనిత, గండిబాబ్జి, సంధ్యారాణి, లలితకుమారి, టీడీపీ నాయకులు కోరాడ రాజబాబు, బండారు అప్పలనాయుడు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్, శ్రీనివాసరావు, టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, ఎమ్మెల్సీలు గండిబాబ్జి, సంధ్యా రాణి, లలితకుమారి, టీడీపీ నాయకులు బండారు అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

## రాజ్యసభకు ఆప్ అభ్యర్థిగా
# స్వాతి మలివాల్

### మహిళా కమిషన్‌కు రాజీనామాతో ఉద్యోగుల భావోద్వేగం

**న్యూఢిల్లీ,జనవరి5(శ్రీచక్ర) :**

ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్‌ను ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎన్నికలకు నామినేట్ చేసింది. శుక్రవారం జనవరి 19న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఆమె తన పదవికి రాజీనామా చేసింది. ఈ క్రమంలో తన కార్యాలయం లో రాజీనామా లేఖపై సంతకం చేసి ఆమె వెళుతున్న క్రమంలో అక్కడి సిబ్బంది ఉద్వేగానికి లోనయ్యారు. ఆమెను పలువురు మహిళలు హత్తుకుని కన్నీరు పెట్టుకున్నారు. అంతేకాదు ఇంకొంత మంది స్వాతి వెళుతున్న క్రమంలో చప్పట్లు కొడుతూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సందర్భాలు చాలా అరుదుగా జరుగుతాయని చెప్పవచ్చు. అయితే స్వాతి మలివాల్ చిన్న వయస్సులోనే ఢిల్లీ మహిళా కమిషన్(ఆఅచి) చీఫ్‌గా పదవి బాధ్యతలు స్వీకరించి ఎన్నో సవాళ్లను స్వీకరించింది. దీంతోపాటు అనేక సార్లు ఆమె మహిళల హక్కులు, సామాజిక సమస్యల పట్ల చురుకుగా వ్యవహరించింది. ఇంకొన్ని సార్లు మహిళలపై హింసను ఎదుర్కోవడం సహా కఠినమైన చట్టాలు, లింగ సమానత్వం వంటి అంశాల గురించి స్వాతి ధైర్యంగా ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో ఆమెకు అనేక మంది మహిళలతోపాటు యువకులు కూడా స్వాతి చేస్తున్న అనేక కార్యక్రమాలకు మద్దతు ఇచ్చారు. దీంతో ఆమె పెద్ద ఎత్తున అభిమానులను సంపాదించుకున్నారు. ఇలాంటి క్రమంలో స్వాతి ఇకపై పార్లమెంటులో తన గొంతును వినిపించనుంది. స్వాతి మొదటిసారి నామినేట్ అవుతుండగా.. సంజయ్ సింగ్, ఔఆ గుప్తాలను రెండోసారి రాజ్యసభకు నామినేట్ చేస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు తెలిపాయి.



## వైసీపీకి మరో
# బిగ్ షాక్

- కాపు రామచంద్రారెడ్డికి టిక్కెట్ నిరాకరణ
- నమ్మించి గొంతు కోశారన్న కాపు
- భార్యాభర్తలం ఇద్దరం పోటీ చేస్తామని ప్రకటన

2

## కేశినేని నానిని దూరం
# పెట్టిన టీడీపీ

- వచ్చే ఎన్నికల్లో విజయవాడ టిక్కెట్ నిరాకరణ



2







దాదాపు 15 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగస్తులు తమ నిరసన తెలియజేస్తున్నారు. శుక్రవారం రాష్ట్రంలో ఉన్న ఉద్యోగస్తులందరూ విజయవాడ కేంద్రంలో ఉన్న ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించడానికి దాదాపు 20,000 మంది ఉద్యోగస్తులు విజయవాడకు తరలివచ్చారు. వారిని ఎక్కడికక్కడే పోలీసు అరెస్టు చేశారు. కొంతమంది ఉద్యోగస్తులు ముట్టడించడానికి ప్రధాన కార్యాలయం చేరుకున్నారు అక్కడ పోలీసులకు ఉద్యోగస్తులకు తోపులాట జరిగింది. - విజయవాడ, శ్రీచక్ర

# కేశినేనని దూరం పెట్టిన టీడీపీ

- వచ్చే ఎన్నికల్లో విజయవాడ టిక్కెట్ నిరాకరణ

**విజయవాడ, జనవరి5(శ్రీచక్ర) :**

ఎంపీ కేశినేని నాని కి టీడీపీ షాక్ ఇచ్చింది.. ఈసారి సీటు ఇచ్చేది లేదని తేల్చి చెప్పింది.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయవాడ ఎంపీ అభ్యర్థిగా వేరే వారికి అవకాశం కల్పిస్తున్నట్లు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తనకు సమాచారం అందించారని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని శుక్రవారం ఉదయం సోషల్ మీడియా వేదికగా తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థిగా వేరే వారిని నియమించిన నేపథ్యంలో పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని అధినేత చెప్పిన నేపథ్యంలో పార్టీ అధ్యక్షుడు ఆదేశాలను శిరసా వహిస్తానని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ఈనెల 7వ తేదీన జరిగే బీసీ మహాసభకు ఇన్చార్జిగా వేరే వారిని నియమించినట్లుగా అధినేత నుండి తనకు వర్తమానం అందిందని చెప్పారు. గురువారం సాయంత్రం చంద్రబాబు ఆదేశాల మేరకు మాజీ మంత్రి ఆలపాటి రాజా ,ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టం రఘురాం,మాజీ ఎంపీ కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణ తనను కలసి 7 వ తేదీన తిరువూరు పట్టణంలో జరిగే సభకు వేరే వారిని ఇంచార్జ్ గా చంద్రబాబు నియమించారని కాబట్టి ఆ విషయంలో నన్ను కలగ చేసుకోవద్దని చంద్రబాబు చెప్పారని తనకు తెలియజేసినట్లు చెప్పారు. అట్లాగే రాబోయే ఎన్నికలో నా స్థానంలో విజయవాడ లోకసభ అభ్యర్థిగా వేరేవారికి అవకాశం ఇవాలనుకుంటున్నారని కాబట్టి ఎక్కువగా పార్టీ వ్యవహారలో నన్ను జోక్యం చేసుకోవద్దని చంద్రబాబు ఆదేశించారని తనకు వర్తమానం అందించారన్నారు. అధినేత చంద్రబాబు ఆజ్ఞలను తూచా తప్పకుండా శిరసావహిస్తానని వారికి తాను హామీ ఇచ్చినట్లు చెప్పారు.దీంతో విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి ఎవరు అన్నదానిపై చర్చ ప్రారంభమయింది. కేశినేని సోదరుడు చిన్నీకే టిక్కెట్ ఖరారు చేశారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే సభల నిర్వహణ బాధ్యతలు కూడా ఇస్తున్నారని గుర్తు చేస్తున్నారు. రెండు పార్లమెంటు ఎన్నికల్లో కేశినేని నాని గెలుపులో కీలక పాత్ర పోషించిన చిన్ని.. ఈ సారి అన్న స్థానంలో పోటీ చేయబోతున్నారు. కానీ అన్న మాత్రం ఈ సారి ఆయన కోసం పని చేసే అవకాశం కనిపించడం లేదు. కేశినేని శివనాథ్‌ను అందరూ కేశినేని చిన్నీ అని పిలుస్తారు. తెర వెనుక రాజకీయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. అయితే కేశినేని నాని రెండోసారి గెలిచిన తర్వాత సోదరుడ్ని దూరం పెట్టారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కేశినేని నాని ప్రస్తుతం గుడివాడ ఇంచార్జ్ గా ఉన్న వెనిగండ్ల రాము మంచి స్నేహితులు. ఈ క్రమంలో కేశినేని నాని ఎంపీ అనే పేరును ఉపయోగించు కుని తనకు సమాచారం కూడా ఇవ్వకుండా కేశినేని చిన్ని పలు వివాదాల్లో జోక్యం చేసుకోవటం, అందుకు కేశినేని నాని పేరును వాడుకోవటంపై నాని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని అంటున్నారు. అక్కడి నుంచే సోదరుడితో సంబంధాలు కట్ చేసుకున్నారు.. తనను పార్టీలో వ్యతిరేకించిన బుద్దా వెంకన్న వర్గాన్ని కేశినేని చిన్ని వెనకేసుకురావటం కూడా నానికి మింగుడుపడని అంశంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ముక్కు సూటిగా వ్యవహరించే కేశినేని నాని తనకు వ్యతిరేకంగా వ్యవహరించి, తన పేరును దుర్వినియోగం చేసిన చిన్నిని పక్కన పెట్టారని అంటున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డికి గాయాలు

- ప్రమాదంలో పిఎ వెంకటేశ్వర్లు మృతి

**నెల్లూరు, జనవరి5(శ్రీచక్ర) :**

తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అదే ప్రమాదంలో ఆయన పీఏ వెంకటేశ్వర్లు మృతి చెందారు. విజయవాడ నుంచి నెల్లూరుకు వస్తున్న క్రమంలో హైవేపై ఆయన కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో గాయపడిన ఆయన్ను వెంటనే నెల్లూరు అపోలో ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు.. నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం రేగడిచెలిక గ్రామ సమీపంలో ప్రమాదానికి గురైంది. అర్ధరాత్రి తర్వాత ఈ ప్రమాదం జరిగింది. రేగడి చెలిక గ్రామ సమీపంలో హైవేపై వెళ్తున్న ఓ లారీ టైరు పంక్చర్ కావడంతో అది అకస్మాత్తుగా స్లో అయింది. ఆ లారీ వెనక వస్తున్న ఎమ్మెల్సీ కారు డ్రైవర్ కూడా సడన్ బ్రేక్ వేశాడు. అయినా కూడా ఆ స్పీడ్ లో లారీని కారు వెనక నుంచి ఢీకొంది. ఆ తర్వాత డివైడర్ పై పల్టీ కొట్టింది. చంద్రశేఖర్ రెడ్డి పీఏ వెంకటేశ్వర్లుకి తీవ్ర గాయాలయ్యాయి. ఆయన అక్కడికక్కడే మృతి చెందగా, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తలకు గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో కారులో అయిదుగురు ఉన్నారు. గాయాలపాలైన వారందర్నీ నెల్లూరులోని అపోలో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి ప్రమాదం అనగానే నెల్లూరు జిల్లా నేతలంతా ఆస్పత్రికి తరలి వచ్చారు. ఆయన ఆరోగ్యం ఎలా ఉందని వాకబు చేశారు. రోడ్డు ప్రమాదంలో చంద్రశేఖర్ రెడ్డి తలకు గాయాలయ్యాయి. ఆయన్ను ప్రమాద స్థలం నుంచి వెంటనే నెల్లూరుకి తరలించి అత్యవసర చికిత్స అందించారు. దీంతో ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు వైద్యులు. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. గురువారం విజయవాడలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి బిజీబిజీగా గడిపారు. ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని, పాఠశాల విద్య కమిషనర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ ని కూడా కలిశారు. ఉపాధ్యాయ సమస్యల గురించి సజ్జలతో ప్రత్యేకంగా చర్చించారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఆటో, టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం**

**హైదరాబాద్, జనవరి5(శ్రీచక్ర) :**

మహబూబ్ నగర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బాలానగర్ సమీపంలో ఆటో, టిప్పర్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు తెలుస్తోంది. వేగంగా దూసుకొచ్చిన డీసీఎం వాహనం.. మొదట ఆగి ఉన్న ఆటోను, ఆ వెంటనే ఓ బైక్ ను ఢీకొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిని చికిత్స అందించేందుకు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలిస్తున్నారు.

# ఏపీని 30 ఏళ్లు వెనక్కి నెట్టిన జగన్

**ఒంగోలు, జనవరి5(శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏపీని మరో 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘాటు విమర్శలు చేశారు. తన దివాళాకోరు విధానాలతో ఎపిని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. శుక్రవారం నాడు కనిగిరిలో సమర శంఖారావం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సభకు టీడీపీ, జనసేన శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని కనిగిరి నుంచి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'నేను సైకోకి భయపడను. సైకో పోవాలి.... సైకిల్ రావాలి. పులివెందుల నుంచి వచ్చి చీమకుర్తి గ్రానైట్ దోచుకుంటున్నారు. కనిగిరి ప్రాంత ప్రజలు పేదరికంలో ఉన్నా....ఇతర ప్రాంతాల వలస వెళ్లి స్థిరపడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వా కనిగిరి రూపురేఖలు మారుస్తాను. అభివృద్ధి, సంక్షేమం టీడీపీ నినాదం. దేశంలో మొదటిసారి రెండు రూపాయలకే ఎన్టీఆర్ బియ్యం ఇచ్చారు. ప్రజలకి జగన్ ఇప్పుడు 10రూపాయలు ఇచ్చి.. 100 దోచుకుంటున్నారు. జగన్ ప్రభుత్వానికి సంపద సృష్టించడం తెలియదు... ఉద్యోగాలు ఇవ్వడం తెలియదు. జాతీయ స్థాయిలో జరిగిన సర్వేలో నిరుద్యోగంలో ఏపీ మొదటి స్థానంలో ఉంది' అని చంద్రబాబు తెలిపారు. ఒక్క ఛాన్స్ ఇచ్చారు.... ఇప్పుడు మోసపోయామని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో జగన్ ముద్దులు పెట్టి ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారు. రాష్ట్రాన్ని సైకో చేతిలో పెడితే ఐదేళ్లలో ఐదు కోట్ల మంది బాధితులు అయ్యారు. టీడీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇస్తే....జగన్ గంజాయి ఇస్తున్నాడు. దేశంలో పెట్రోల్, డీజిల్, ఏపీలో విద్యుత్ ఛార్జీలు ఎక్కువ. జగన్ దోపిడీ వల్ల విద్యుత్ బిల్లులు పెరిగాయి. చెత్త నుంచి సంపద సృష్టించాలని మేం ప్రయత్నించాం. చెత్త మీద పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుంభకోణాలు జరుగుతున్నాయి. టీడీపీ ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా ఇస్తే జగన్ ట్రాక్టర్ ఇసుకకి 5000 వేల రూపాయలు వసూలు చేస్తున్నాడు. జగన్ నాసిరకం మద్యం అమ్మి పేదల రక్తం తాగుతున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం తక్కువ ధరకే ఇస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కనిగిరి రూపురేఖలు మారుస్తా. అభివృద్ధి, సంక్షేమం టీడీపీ నినాదం. దేశంలో మొదటి సారి రెండు రూపాయలకే ఎన్టీఆర్ బియ్యం ఇచ్చారు. ప్రజలకి 10 రూపాయలు ఇచ్చి 100 దోచుకుంటున్నారు. జగన్ ప్రభుత్వానికి సంపద సృష్టించడం తెలియదు. ఉద్యోగాలు ఇవ్వడం తెలియదు. జాతీయ స్థాయిలో జరిగిన సర్వేలో నిరుద్యోగంలో ఏపీ మొదటి స్థానంలో ఉంది. 2019లో ఒక్క ఛాన్స్ ఇచ్చారు. ఇప్పుడు మోసపోయామని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో ముద్దులు పెట్టి ఇప్పుడు పిడి గుద్దులు గుద్దుతున్నారు. ' అని చంద్రబాబు విమర్శించారు. 'రాష్ట్రాన్ని సైకో చేతిలో పెడితే ఐదేళ్ళలో ఐదు కోట్ల మంది బాధితులు అయ్యారు. టీడీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇస్తే....జగన్ గంజాయి ఇస్తున్నాడు. జగన్ ప్రభుత్వంలో వీరబాదుడు. దేశంలో పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు ఏపీలో ఎక్కువ. జగన్ దోపిడీ వలన విద్యుత్ బిల్లులు పెరిగాయి. చెత్త నుంచి సంపద సృష్టించాలని మేం ప్రయత్నించాం. చెత్త మీద పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్. రాష్ట్రాన్ని 30 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్ళాడు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుంభకోణాలు జరుగుతున్నాయి. టీడీపీ ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా ఇస్తే జగన్ ట్రాక్టర్ ఇసుకకి రూ. 5000 వేలు వసూలు చేస్తున్నాడు. జగన్ నాసిరకం మద్యం అమ్మి పేదల రక్తం తాగుతున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నాణ్యమైన మద్యం నాణ్యమైన ధరకి ఇస్తాం.' అని చంద్రబాబు అన్నారు.

# రామజన్మబూమి ట్రస్ట్ ఉదాత్త నిర్ణయం

- బాబ్రీ మసీదు లాయర్‌కు ఆహ్వాన పత్రిక

**అయోధ్య, జనవరి 5 (శ్రీచక్ర) :**

ఈనెల 22వ తేదీన అయోధ్యలోని రామమందిరంలో రామ్ లల్లా ప్రతిష్టాపన కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న సందర్భంగా ..ట్రస్ట ఓ ఉదాత్త నిర్ణయం తీసుకుంది. బాబ్రీకి మద్దతుగా వాదించిన ముస్లిం లాయర్‌కు ఆహ్వాన పత్రిక పంపించింది. ఇది హిందువులకు సంబంధించిన వేడుక కాబట్టి, ఆ వర్గం వారికే ఆహ్వానాలు అందుతాయన్న భావన దాదాపు అందరిలోనూ ఉంది. కానీ.. అది అవాస్తవమని రామాలయ ట్రస్టు నిరూపించింది. హిందూ, ముస్లిం అనే తేడాలేమీ ఉండవని.. అందరూ సమానమేనని చాటి చెప్పింది. ముస్లిం అయిన ఇక్బాల్ అన్సారీని ఆహ్వానించడమే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. రామజన్మభూమి, బాబ్రీ మసీదు భూ వివాదం కేసులో ఇక్బాల్ అన్సారి ఒక మాజీ న్యాయవాది. ఆయన బాబ్రీ మసీదుకు కీలక మద్దతుదారుగా ఉన్నారు. అంతకుముందు ఆయన తండ్రి హషీమ్ అన్సారీ (95) ఈ కేసులో న్యాయవాదిగా ఉన్నారు. ఆయన 2016లో మృతి చెందిన తర్వాత ఇక్బాల్ ఈ కేసుని కోర్టులో ముందుకు తీసుకెళ్లారు. రామ మందిర నిర్మాణానికి వ్యతిరేకంగా గొంతెత్తలేదు కానీ.. బాబ్రీ మసీదు విషయంలో న్యాయం జరగాలని ఇక్బాల్ వాదించారు. ఆయనకు ఇప్పుడు రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం అందడం ఆసక్తిగా మారింది. మరో విశేష ఘట్టం ఏమిటంటే.. డిసెంబర్ 30న ప్రధాని నరేంద్ర మోదీ అయోధ్యలో పర్యటించినప్పుడు, ఆయన్ను పూలవర్షంతో ఘనంగా స్వాగతించిన వ్యక్తుల్లో ఇక్బాల్ అన్సారీ కూడా ఉన్నారు. ప్రధాని మోదీ తమ ప్రాంతానికి వచ్చారని, ఆయన అతిథి అని, అలాగే ఈ దేశానికి ప్రధానమంత్రి అని ఇక్బాల్ పేర్కొన్నారు. దర్శనం కోసం ప్రధాని మోదీ అయోధ్యకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. రామ మందిర ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ప్రధాని మాత్రమే నిర్వహించాలని ఆయన సూచించారు.

# సత్రాల కూల్చివేత తగదు: చింతామోహన్

**తిరుపతి, జనవరి 5 (శ్రీచక్ర) :**

గోవిందరాజు స్వామి సత్రాలు కూల్చివేయాలని టీటీడీ పాలకమండలి నిర్ణయించడం తగదని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. శుక్రవారం గోవిందరాజు స్వామి సత్రాల కూల్చివేతను చింతామోహన్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రూ.600 కోట్లు వెచ్చించి అతిథి గృహాల నిర్మాణం చేయాలనే ప్రతిపాదన వెనక కోట్ల రూపాయల అవినీతి జరుగుతోందని ఆరోపించారు. వైసీపీలోని కీలక వ్యక్తికి రూ.50 కోట్లు ముట్టినట్టు తనకు సమాచారం ఉందన్నారు. కొన్ని కోర్టులు కూడా అవినీతిమయం అయిన నేపథ్యంలో గోవిందరాజస్వామి సత్రాల కూల్చివేత వెనుక ఉన్న అవినీతిని తిరుపతిలో వీధి వీధికి తీసుకుపోతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని చింతామోహన్ స్పష్టం చేశారు.

# సుప్రీంకోర్టులో భారతీ సిమెంట్స్‌కు ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, జనవరి 5 (శ్రీచక్ర) :**

సుప్రీంకోర్టులో భారతీ సిమెంట్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జగన్ అక్రమాస్తుల కేసులో భారతీ సిమెంట్స్ ఎఫ్‌డీలపై తెలంగాణ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తప్పు బట్టింది. భారతీ సిమెంట్స్‌కు చెందిన రూ.150 కోట్లు విడుదల చేయాలని గతంలో ఈడీని హైకోర్టు ఆదేశించింది. బ్యాంకు గ్యారంటీలు తీసుకుని ఎఫ్‌డీలు విడుదల చేయాలని సూచించింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై గతంలో ఈడీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ అభయ్ ఒఖా నేతృత్వంలోని ధర్మాసనం ఈడీ వాదనలతో ఏకీభవించింది. గతంలో ఇచ్చిన తీర్పును మరోసారి పరిశీలించాలని హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది.కాగా, బ్యాంకు గ్యారంటీలు తీసుకున్నాకే ఎఫ్‌డీలు జప్తు చేశారని భారతీ సిమెంట్స్ న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఎఫ్‌డీలపై వచ్చిన వడ్డీనైనా విడుదల చేయాలని భారతీ సిమెంట్స్ మరో పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. పిటిషన్లపై విచారణ ముగిసినట్లు ప్రకటించింది. అభ్యంతరాలు ఉంటే హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసింది.

# వైసీపీకి మరో బిగ్ షాక్

- కాపు రామచంద్రారెడ్డికి టిక్కెట్ నిరాకరణ
- నమ్మించి గొంతు కోశారన్న కాపు
- భార్యాభర్తలం ఇద్దరం పోటీ చేస్తామని ప్రకటన

**అమరావతి, జనవరి5(శ్రీచక్ర) :**

వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ చీఫ్, సీఎం జగన్ కు పంపించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రామచంద్రారెడ్డి.. సీఎం జగన్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. జగన్‌ను నమ్ముకుని కాంగ్రెస్ నుంచి వచ్చానన్న రామచంద్రారెడ్డి... తనకు మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. జగన్ చెప్పిన ప్రతి పని చేశామని ఇప్పుడు... సర్వేపేరు చెప్పి టికెట్ ఇవ్వలేమనడం బాధగా ఉందని కాపు రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీలో తమకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కనీసం జగన్ తనకు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కల్యాణదుర్గం నుంచి తాను, రాయదుర్గం నుంచి తన భార్య స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. కాపు రామచంద్రారెడ్డి 2009లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాయదుర్గం నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్ సీపీలో చేరారు. 2012లో జరిగిన ఉపఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. రాష్ట్ర విభజన తరువాత ఏపీలో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అతి స్వల్ప మెజారిటీతో ఓటమి పాలయ్యారు. ఇక 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీచేసి 14 వేల 49 ఓట్ల మెజారిటీతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఈ క్రమంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వైసీపీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సర్వే పేరు చెప్పి తన గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయదుర్గం, కళ్యాణ దుర్గం నుంచి రెండు చోట్ల తాను, తన భార్య పోటీ చేస్తామని స్పష్టం చేశారు.'రాయదుర్గం నుంచి నా భార్య తప్పని సరిగా పోటీ చేస్తారు. సీఎంను కలిసి మాట్లాడడం మాకు కుదరలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కలిసే అవకాశం రాలేదు. ఇంత కన్నా అవమానం మాకు ఎప్పుడు జరగలేదు. నమ్మించి తెచ్చి మా గొంతు కోశారు. ఇకనైనా సొంత నిర్ణయంతో స్వతంత్రంగా లేదా అవకాశం కల్పించిన ఏ పార్టీ అయినా పోటీకి సిద్ధం. నేటికీ ఒక్కసారి కూడా వేరే పార్టీతో మాట్లాడలేదు. మా ఇంటి నిండా లైట్ లు వేస్తే జగన్ ఫోటో లే కనబడతాయి. వైసీపీ పెట్టినప్పుడు ఐదేళ్లు పదవీకాలం వదులుకొని వచ్చాను. 2014, 19లో పోటీ చేయను అన్నా మంత్రి పదవి ఇస్తాను అని పోటీ చేయించారు. రాత్రి, పగలు గడప గడపకు తిరిగాను అయిన సర్వే పేరుతో టికెట్ నిరాకరించారు. మా జీవితాలు సర్వనాశనం అయ్యాయి. ఈ రోజు వరకు జగన్ మా దేవుడు అనుకున్నాం. జగన్ మా గొంతు కొస్తాడనుకోలేదు. స్వతంత్రంగా గెలిచే సత్తా కూడా మాకు ఉంది' అని కాపు రామచంద్రారెడ్డి అన్నారు.

# సీట్ల షేరింగ్‌లో విభేదాలు లేవు

- ఉమ్మడి ఆలోచనతో ముందుకు వెళుతున్నాం
- శివసేన ఎంపి సంజయ్ రౌత్ వెల్లడి

**ముంబై, జనవరి 5 (శ్రీచక్ర) :**

ఇండియా కూటమిలో సీట్ల కేటాయింపులో విభేదాలు ఏమీ లేవని శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం తెలిపింది. మహారాష్ట్రలో అయితే సవ్యంగానే సాగుతుందని చెబుతుంది. మిగతా చోట్ల కూడా త్వరలో స్పష్టత రానుందని వివరించింది. కూటమిలో సీట్ల కేటాయింపుపై కొద్దిరోజుల క్రితం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హై లెవల్ కమిటీని నియమించారు. కమిటీలోని సీనియర్ నేతలతో మాట్లాడానని, కొద్దిరోజుల్లో కమిటీతో సమావేశం అవుతాం. దీంతో ప్రాథమిక చర్చలు ముగుస్తాయిని శివసేన నేత సంజయ్ రౌత్ అన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ , ఎన్సీపీ, శివసేన, వీబీఏ పార్టీలతో చర్చలు కొలిక్కి వచ్చాయి. ఇక్కడ చర్చలు సానుకూలంగా జరిగాయని.. నాలుగు పార్టీల్లో ఎక్కడ విభేదాలు రాలేవు. మొదట మాత్రం సీట్ల పంపకంపై స్పష్టత లేదని అంగీకరించారు. అందుకే లుకలుకల విషయం బయటకు పొక్కి ఉంటుందని సంజయ్ రౌత్ అన్నారు. మహారాష్ట్రలో శివసేన యూబీటీ 23 చోట్ల, ఎన్సీపీ 11 సీట్లు, కాంగ్రెస్ పార్టీ 22 స్థానాల్లో బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం నాడు ఢిల్లీలో అలయన్స్ కమిటీ, మేనిఫెస్టో కమిటీతో సమావేశం అయ్యారు. సీట్ల కేటాయింపు గురించి అలయన్స్ కమిటీ కన్వీనర్ ముకుల్ వాస్నిక్ వివరించారు. మేనిఫెస్టో రూప కల్పన జరుగుతుందని.. సీట్ల కేటాయింపు పక్రియ తుది దశకు చేరిందని పేర్కొన్నారు.

# మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధం





**తిక్కారెడ్డికి ఎమ్మెల్యే సవాల్**

**పెద్దకడబూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డికి సవాల్ విసిరారు. శుక్రవారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైఎస్ఆర్ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిపై చర్చకు తాను కూడా అవసరంలేదని, తన అనుచరులనే పంపుతానని తిక్కారెడ్డి సిద్ధమా అని సవాల్ చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా రాంపురం రెడ్డి సోదరులు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. టీడీపీలో ఎమ్మెల్యే టికెట్ కోసం ముగ్గురు పోటీ పడుతున్నారని, తనకే గ్యారెంటీ లేదన్న విషయాన్ని మరిచిపోయిన తిక్కారెడ్డి నియోజకవర్గ ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఎలా ఇస్తారో అర్థం చేసుకోవాలని ప్రజలను కోరారు. మాట ఇస్తే తప్పని నైజం రాంపురం రెడ్డి సోదరులదని గుర్తు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి రాష్ట్ర ప్రజల చెవిలో పువ్వు పెట్టేందుకు ఆరు గ్యారెంటీల పేరు మోసం చేసేందుకు తెర లేపారని, బాబు మాయ మాటలకు మరోమారు మోసపోవద్దని హితవు పలికారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వతాతలకు నెలకు రూ. 3 వేలు పింఛన్ ఇస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని స్పష్టం చేశారు. పెద్దకడబూరు మండలంలో మొత్తం 7, 729 మంది అవ్వతాతలు, వితంతువులు, వికలాంగులకు నెల రూ. 3 వేలు చొప్పున ప్రతి నెల ఒకటో తారీఖునే తలుపు తట్టి ఇచ్చే ఘనత దేశంలో ఒక్క జగన్ కే దక్కిందన్నారు. ఇందులో 92 కొత్త వారికి పింఛన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఆరు గ్యారెంటీల మోజుతో బాబుకు ఓటు వేస్తే మరోమారు మోసపోయినట్లేనని, మాట మీద నిలబడే వ్యక్తిత్వం చంద్రబాబుది కాదని చెప్పారు.

**ఎమ్మెల్యేగా తిక్కారెడ్డి గెలిస్తే రాజకీయ సన్యాసం..**

మంత్రాలయం ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిపై టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి విజయం సాధిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని తారాపురం శ్రీ గిడ్డాంజనేయస్వామి సాక్షిగా ఒట్టు వేసి చెపుతున్నానని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి సవాల్ విసిరారు. 2024 ఎన్నికల్లోను మంత్రాలయం ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఉప సర్పంచ్ విజయేంద్రరెడ్డి, కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్లప్ప, సర్పంచులు చంద్రశేఖర్, ఇస్మాయిల్, నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, తిక్కన్న, ముక్కరన్న, జాము మూకన్న, డీఎల్ డీఓ నాగేశ్వరరావు, ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఆయా గ్రామాల పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు అందించే జగన్‌ను మళ్లీ సీఎంగా దీవించండి

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి





**పెద్దకడబూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లోను మళ్లీ ముఖ్యమంత్రిగా దీవించాలని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని సచివాలయం – 1 పరిధిలో గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకొని రావాలని, తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. దేశ చరిత్రలోనే అర్హులైన వారందరికీ రాజకీయాలకు అతీతంగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే సంక్షేమ ఫలాలను జమ చేయడం ఒక్క ఏపీలో జగన్ కే దక్కిందన్నారు. అందులోనూ మహిళా సాధికారత కోసం ప్రతి పథకం మహిళలకే అందేలా కృషి చేశారని గుర్తు చేశారు. టీడీపీ మరోమారు ఆరు గ్యారెంటీలు పేరుతో మీ ముందుకు వస్తుందని, ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తిత్వం చంద్రబాబుకు లేదని, ఆరు గ్యారెంటీలను నమ్మి మరోమారు మోసపోవద్దని కోరారు. మీ వెన్నంటి ఉండే తనను మరోమారు మంత్రాలయం ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్ ను దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, గ్రామ సర్పంచులు రామాంజనేయులు, చంద్రశేఖర్, ఇస్మాయిల్, మాజీ ఎంపీపీ రఘురామ్, వైసీపీ నాయకులు పూజారి ఈరన్న, జాము మూకయ్య, శివరామిరెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, నవీన్ రెడ్డి, విజేయేంద్రరెడ్డి, ముక్కరన్న, దస్తగిరి, అర్లప్ప, ప్రసాద్, శాంతిరాజు, రామాంజనేయులు, ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఏఓ వరప్రసాద్, ఏఈలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ గ్రామ గ్రామాన బలపేతం చేస్తాం

- జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న



**పెద్దకడబూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

మంత్రాలయం నియోజకవర్గంలో గ్రామ గ్రామాన జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జ్ వాల్మీకి లక్ష్మన్న అన్నారు. శుక్రవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాల్, మేకడొన గ్రామాలలో జనసేన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు 2024 ఎన్నికల్లో జనసేన, టిడిపి పొత్తులో భాగంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జనసేన, టిడిపి విజయం తప్పకుండా సాధిస్తుందని, దీనికోసం జన సైనికులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇద్దరు కలిసి ప్రజా సంక్షేమ పథకాలను రూపొందించడం జరిగిందని, రైతులకు, స్త్రీలకు నిరుద్యోగ యువతకు, సామాన్య ప్రజలందరికి ఉపయోగపడే విధంగా మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సదుద్దేశంతో చంద్రబాబు నాయుడుతో పవన్ కళ్యాణ్ కలిసి నడుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అలీ భాష, మల్లికార్జున, రాఘవరెడ్డి, గౌస్ మోదిన్, నరసయ్య, రామకృష్ణ, శ్రీనివాసులు, హనుమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి



**పెద్దకడబూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దకడబూరులో వేతనాలు పెంచాలని అంగన్వాడీలు 25 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో కుటుంబ జీవనం భారమవుతుందని అంగన్వాడీలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మొర పెట్టుకున్నా సీఎంకు చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తిక్కన్న, పరమేష్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## కడప పట్టణంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి ఆధ్వర్యంలో నిరసన



**కడప సిటీ, జనవరి5(శ్రీచక్ర) :**

కడప కార్పొరేషన్ కార్యాలయం ముందు కడప పట్టణంలోని మున్సిపల్ కార్మికుల కు అండగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీ యుసి. కడప పట్టణంలోని మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే 2024 ఎన్నికల్లో సీఎం సీటు గోవిందా. గోవిందా గోవిందా నామ స్వర్ణ తో కడప మున్సిపాలిటీ ఆఫీసు ముందు మారు మోగింది. ఇప్పటికైనా ప్రభుత్వము కళ్ళు తెరిచి మున్సిపాలిటీ వర్కర్స్ యొక్క న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని ఏఐటియుసి నాయకులు హెచ్చరించారు.

## మున్సిపల్ కార్మికులకు రాయలసీమ ట్రేడ్ యూనియన్ (ఆర్‌టియు) మద్దతు



**కడప, జనవరి5(శ్రీచక్ర) :**

మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ ఆర్ టి యు కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న, రాయలసీమ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధిరామయ్య, ఆర్ టి యు జిల్లా కార్యదర్శులు, తస్లీమా, లక్ష్మీదేవి రాయలసీమ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడగలం ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ యార్డు హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కాసిం తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్లోని దళితుల్లో చైతన్యం తీసుకొస్తాం



**దళిత బిడ్డ మేలుకో పేరుతో టిడిపి కొత్త కార్యక్రమం**

- టిడిపి గెలిస్తేనే దళితులకు న్యాయం.. టి.జి భరత్

**కర్నూలు, జనవరి 5(శ్రీచక్ర) :**

కర్నూల్లోని దళితుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు దళిత బిడ్డ మేలుకో పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ తెలిపారు. శుక్రవారం నగరంలోని మౌర్య ఇన్‌లో టిడిపి సీనియర్ దళిత నాయకులు, అనుబంధ సంఘాల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. వాడవాడలా తిరిగి దళితులను కలిసేందుకు నేతలందరూ ఈ కార్యక్రమం చేసేందుకు ముందుకు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. టిడిపి హయాంలో దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఏం చేశామన్నది వివరిస్తామన్నారు. దీంతో పాటు ఈ ప్రభుత్వ హయాంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో తెలియజేస్తామని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే దళితులందరికీ మేలు జరుగుతుందన్నారు. నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన నగరమా మేలుకో కార్యక్రమం మాదిరిగానే మైనారిటీ కమిటీ, మహిళా కమిటీ కూడా స్వతహాగా ముందుకొచ్చి కార్యక్రమాలు చేయడం సంతోషించే విషయమన్నారు. దళితుల నాయకుల ఆధ్వర్యంలో చేయనున్న ఈ కార్యక్రమాన్ని 33 వార్డుల్లో విజయవంతంగా పూర్తి చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు బొల్లెద్దుల రామకృష్ణ, దేవా, సుంకన్న, పోతురాజు రవి, గున్నామార్క్, సురేంద్ర, మోహన్, నాగన్న సుందరరాజు, జూటూరు రవి, రాజ్ కుమార్, నరసింహులు, పాల్‌రాజ్, ప్రసాద్, ఈశ్వర్, పెంచలయ్య, శ్యాం, ప్రభాకర్, శ్రీనివాసులు, పవన్, పండు, కిరణ్, అజయ్, భాస్కర్, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# హెూరా హెూరీగా ఖో ఖో పోటీలు



**కనిగిరి, జనవరి 5(శ్రీచక్ర) :**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ఉత్తమ ప్రతిభను చాటాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోకో క్రీడలను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర పోటీలలో క్రీడా కారులు తమ ప్రతిభను చాటేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. క్రీడాకారులు ఖో ఖో క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా ఖ్యాతిని చేరాలని అన్నారు. క్రీడాకారులకు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్య రావు వైసీపీ నాయకులు దాసరి మురళి కృష్ణ,కోకో టీం కోచ్ భవనం కాశి విశ్వనాథరెడ్డి పాశం సుశీల శ్రీదేవి సచివాలయం సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా మేమున్నాం





**కడప, జనవరి5(శ్రీచక్ర) :**

కడప నగర పరిధిలోని రోడ్లపై ఉన్నటువంటి అభాగ్యులకు,అనాధలకు మేమున్నాం అంటూ భరోసా ఇవ్వడం జరిగింది. శుక్రవారం ప్రోజెక్ ఆలంబన పేరుతో చేయుత నందిస్తున జే.బీ వీ.ఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మణికంఠ చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు ముక్తుడినయమని వారి జన్మదినం సందర్భంగా తమ వంతు సహకారం అందించడం లో బాగంగ రోడ్ల పై ఉన్నవారికి ప్రాజెక్ట్ ఆలంబన తో దుపట్లు పంపిణి కార్యక్రమం చేశామనితెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే ప్రతి ఒక్కరిని జిల్లా యువజన అధికారి ప్రోత్సహించడం అభినందనీయమని అనీ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ మరియు జే.బీ.వీ.ఎస్ ది ప్రిజర్వర్ సేవాసమితి వ్యవస్థాపకుడైన అశోక్ స్పష్టం చేశారు. సంస్థ సభ్యురాలు అయిన సిరి చందన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ఆలంబనలో భాగంగా నిరాశేయులు, అభాగ్యులు,అవసరంలో ఉన్నవారికి వారికి తమ వంతు సహకారాన్ని అందజేయబోతున్నామని అందులో భాగంగానే నెహ్రూ యువ కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ ఆండ్ స్పోర్ట్స్ డిస్టిక్ యూత్ ఆఫీసర్ మణికంఠ గారి పుట్టినరోజు ని చేసామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ ఆండ్ సమస్త సభ్యులు అశోక్,జోష్ కుమార్,నారాయణ, ప్రవలిక, నీరజమని,జేపీ, సంజయ్, సోలమన్, మునివర్ధాన్,తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు తమ విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

● టీడీపీ ఇన్‌చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి





**ప్రొద్దుటూరు, జనవరి5(శ్రీచక్ర) :**

విధి నిర్వహణలో అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జి. వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బూతు వారీగా దొంగ ఓట్లు, మృతుల ఓట్లు, డబుల్ ఓట్లు వున్న వారి డేటా ను తాను ప్రత్యేక బృందాలతో తెప్పించుకొని ఆధారాలతో సహా పిర్యాదు చేశానని, ఈ విషయమై ప్రొద్దుటూరు ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ మోహన్ ని ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసిందని వివరించారు. అధికార పార్టీ వారి వొత్తిడి వలన ఆయన సరిగా స్పందించలేదని, ఓటు తొలగించలేదని తెలిపారు. తన ఫిర్యాదు ఎన్నికల సంఘం స్వీకరించి దర్యాప్తు చేసి సస్పెండ్ చేసిందని స్పష్టం చేశారు. రాచమల్లు చెప్పారని ఓట్లు తొలగించి అధికారి, ఇప్పుడు రాచమల్లు కాపాడతారా అని ప్రశ్నించారు. తనపై అక్రమ కేసులు నమోదు చేశారని, ప్రభుత్వాలు శాశ్వతం కాదని, రానున్న తమ తెలుగుదేశం ప్రభుత్వంలో నిజానిజాల నిర్ధారణ చేయిస్తామని వివరించారు. తెలంగాణలో రాష్ట్ర డీజీపీ లాంటి వారినే సస్పెండ్ చేశారు ఎన్నికల కమిషన్, అలాంటిది మీపై వారు చర్యలు తీసుకోరు ఆని ఎలా అనుకున్నారన్నారు. ప్రొద్దుటూరు లో 2 టౌన్ సీఐ ఇబ్రహీం గురించి ఫిర్యాదు చేశానని, త్వరలో వేటు తప్పదు. న్యాయస్థానం, కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను చేస్తుందని స్పష్టం చేశారు. ట్రబుల్ మాంగ్లర్స్ అని టిడిపి వారినే టార్గెట్ చేశారు, గూగుల్ మ్యాప్ ద్వారా సమాచారం సేకరించామని, త్వరలో ఇచ్చిన బలమైన ఆధారాల ద్వారా సీఐ ఇబ్రహీం పై చర్యలు తప్పవన్నారు. అందరూ సీఐ లకు తానే బాస్ గా ఇబ్రహీం వ్యవహరిస్తున్నారని, మరి ఎస్పై పై దాడి చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం, ప్రజల జోలికి వస్తే తాను వుపెక్షించనని తెలిపారు. టిడిపి నాయకులకు, కార్యకర్తలకు వారి కుటుంబాల పై మితిమీరిన జోక్యం చేసుకుంటే పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని, పోలీసులుఇది గుర్తు పెట్టుకొని పని చేయాలని అన్నారు.

## ఆరోగ్య సురక్ష పేదవాడికి వరం గుడిపాటిపల్లి సర్పంచ్

● జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ప్రారంభం

**వెలిగండ్ల, జనవరి 5(శ్రీచక్ర) :**



జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు గొప్ప వరమని వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి సర్పంచ్ కటికల రిబ్కావెంకతరత్నం అన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష గుడివాడపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేద ప్రజల కోసం ఆలోచించే వ్యక్తిని ఆన్నారు వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం మాట్లాడుతూ నిరంతరం పేదవాడి పక్షాన ఆలోచించే ఏకైక వ్యక్తి మన రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వారి ఆలోచన ఎప్పుడూ పేదవాడికి మంచి చేయాలని ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెలిగండ్ల సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ నాగేశ్వరరావు, డాక్టర్ మౌనిక, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల విషయంలో నాడు ఇచ్చిన మాట నెరవేర్చిన ఘనత జగన్ దే



**ప్రొద్దుటూరు, జనవరి5(శ్రీచక్ర) :**

రాష్ట్రంలోని అవ్వ తాతలకు పింఛన్ దారులకు విడతలవారీగా పింఛన్ పెంపు చేస్తానని నాడు మాట ఇచ్చి నేడు నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని జిన్నా రోడ్డు నందు, రిషి అపార్ట్మెంట్ వద్ద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 3000 రూపాయల ఫించన్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 రూపాయల నుండి మూడు వేల రూపాయల వరకు పెన్షన్ పెంచిన ఘనత దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి లేదని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డే అన్నారు. అవ్వ తాతలకు అన్నం పెట్టాలంటే కుటుంబ సభ్యులే బాధపడేవారని పెన్షన్ పెంచిన తర్వాత అవ్వ తాతలు కడుపునిండా అన్నం తింటున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పెన్షన్ దారులు పెన్షన్ తీసుకోవాలంటే ఉదయం పుకాసి నుంచి పెన్షన్ కోసం కాపు కాసేవారని, పెన్షన్ కోసం కావు ఒక వృద్ధుడు నీరు లేక మృతి చెందిన సంఘటన కూడా గత ప్ర భుత్వంలో చోటుచేసుకుందన్నారు. అవ్వ తాతల బాధలు చూడలేక వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వగానే వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటర్ ద్వారా ఒకటవతేదీ కోడి కూయక ముందే పెన్షన్ దారులకు ఇంటి ముంగిట చేరువేర్చిన ఘనత ముఖ్యమంత్రిగా అన్నారు. జరగబోయే ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, 14 వ వార్డు కౌన్సిలర్ జిలాన్, 15వ వార్డు కౌన్సిలర్ ముదిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, 16వ వార్డు ఇంచార్జ్ శ్రీనివాసులు రెడ్డి, 19వ వార్డు ఇంచార్జ్ చాను, కో ఆప్షన్ మల్లికార్జున యాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, సచివాలయ సిబ్బంది వాలంటరీలు మరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు మహిళ నాయకురాలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు వెలికి తీయాలి




**కడప సిటీ, జనవరి5(శ్రీచక్ర) :**

విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను నిమిడికృత సామర్థ్యాలను బయటకు తీసేందుకే కడపలో జరిగినబాలోత్సవం కార్యక్రమం. విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు పాటలు మాటలు కూడా ముఖ్యమే. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి. మాట్లాడుతూ.. ఈ నాడు కడప నగరంలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ మరియాపురం నందు కడప బాలోత్సవం ప్రథమ పిల్లల పండగ కార్యక్రమాన్ని బాలొస్తవం కమిటీ ఆధ్వర్యంలో దిగ్విజయంగా జరిపారు. కమిటీ అధ్యక్షులు జి. గోపాల్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పరిశ్రమల శాఖ మరియు ఉపాధ్యక్షులు డాక్టర్ సి ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ రాహుల్ మరియు కార్యదర్శి బి లక్ష్మీ రాజా ఉపాధ్యాయ నాయకులు వారి ఆధ్వర్యంలో మొదటి రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నిమిడీ కృత సామర్థ్యాలను వెలికి తీయడానికి కడప బాలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 43 రకాల యాక్టివిటీస్ తోటి అకాడమిక్, నాన్ అకాడెమీక్, ముఖ్యంగా జానపద నృత్యం, ఏకపాత్రాభినయం, లఘు నాటిక లు, శాస్త్రీయ నృత్యం, దేశభక్తి గీతాలాపన, వ్యాసరచన పోటీలు లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసము మరియు కాంపిటీటివ్ స్పిరిట్ను కలిగించే రీతిలో ఈ కార్యక్రమానికి నాంది బలికామన్నారు. కార్యదర్శి లక్ష్మీరాజా మాట్లాడుతూ కడప బాలోత్సవం వేదికగా విద్యార్థులకు నైతిక విలువలు మరియు క్రమశిక్షణ పెంచే దిశగా సమాజంలో ఉన్నత స్థానం కోసం వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా బాలోత్సవం కార్యక్రమాన్ని రూపొందించాము. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు డాక్టర్ సి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు గొప్ప స్థానంలో చేరుకోవడానికి మార్కులే ప్రామాణికం కాదు కృషి పట్టుదల తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు ఆసక్తి ఉన్న కోర్సులు ఎంపిక చేసుకొని ఉన్నత స్థానం కోసం ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వై రాఘవరెడ్డి, ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి,కడప బాలోత్సవం కార్యక్రమాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు బాల ఎల్లారెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి నాగ మునిరెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉయ్యాలవాడ కాంస్య విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి..!

● జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి5(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కు ప్రతి రెడ్డి బిడ్డ హాజరై విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. 7వ తేదీన ఆదివారం అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వై యస్ ఆర్ కడప జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి,ఎపి రెడ్డి సంఘం రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్ము వెంకటేశ్వర రెడ్డి లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులో రెడ్డి సోదరులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు,రెడ్డి కులస్తుల ముద్దుబిడ్డ, ఆంగ్లేయులను తరిమి కొట్టి, గడగడలాడించిన ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్ర మాన్ని జిల్లా అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమ, పోరాటాలతో రెడ్డి కులస్తుల్లో స్ఫూర్తిని నింపిన ఏకైక నాయకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఆయన త్యాగం ఎప్పటికీ మరువ లేనిదన్నారు. ప్రజలంతా నరసిం హారెడ్డి అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలంటూవారు పిలుపు నిచ్చారు. ముఖ్యంగా విగ్రహావిష్కరణతో పాటు రెడ్డి ఆత్మీయ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లె నాగిరెడ్డి, కోట శివశంకర్ రెడ్డి, బి.రామగోపాల్ రెడ్డి, డి.సుబ్బా రెడ్డి, బి. కిరణ్ కుమార్ రెడ్డి,అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బి.కొండారెడ్డి, నారుపల్లె లక్ష్మినారాయణ రెడ్డి,రవీంద్రారెడ్డి తదితరులను కలిసి ఆహ్వానించినట్లు వారు తెలిపారు. కావున జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున రెడ్డి బంధువులు,రెడ్డి ఆత్మీయులు, రెడ్డి సంఘం సభ్యులు అందరూ ఉదయం 9 గంటల కల్లా అనంతపురం పట్టణానికి చేరుకోవాలని జగన్మోహన్ రెడ్డి కోరారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కనిగిరి, జనవరి 5(శ్రీచక్ర) :**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత పట్టణ ప్రజలందరికీ ఉందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉన్న కారణంగా శుక్రవారం కనిగిరి పురవీధులలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ వైస్ చైర్మన్లు నాయకులు అధికారులతో కలిసి పట్టణ పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉన్నందువలన వ్యర్థపదార్థాలు చెత్తాచెదారం రోడ్ల పై వేయకుండా కుండీలలో వేయాలని ఆయన పట్టణ ప్రజలకు తెలియ జేశారు. కమిషనర్ నారాయణ రావు మాట్లాడుతూ పట్టణ ప్రజలు దుకాణ యజమాను దారులు చెత్త చేదారాలు రోడ్ల పై వేసిన వారికి రూ.1000/-అపరాధం రుసుము వేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రజలందరు మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే ప్రత్యేక ట్రాక్టర్ లో చెత్తను వేయాలని ప్రజలకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి కౌన్సిలర్ బొట్టు శ్రీనివాసులు చింతం శ్రీనివాసులు సచివాలయం శానిటరీ సెక్రటరీలు మానవతా స్వచ్ఛందా సంస్థ వారు శ్రీనివాస్లు చంద్ర శేఖర్ సుబ్రహ్మణ్యం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఉపాధి ఏది...?

- వలసలను ఆపండి... కొల్లేరు ప్రజలను బతికించండి
- సాంప్రదాయ చేపలు పెంపకానికి అనుమతి ఇవ్వండి
- డ్రైన్ల అక్రమణల తొలగించి నీటిని సముద్రంలోకి పంపండి
- ఐదవ కాంటూరును మూడవ కాంటూరుకు కుదించండి
- మిగిలిన కొల్లేరు భూమిని పేదలకు పంచండి



**దెందులూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

ప్రపంచంలోనే అతిపెద్ద మంచినీటి సరస్సుగా పేరుగాంచిన కొల్లేరు సరస్సు సుమారు 2లక్షల ఎకరాలలో ఏలూరు జిల్లా కృష్ణాజిల్లాలలో 126 గ్రామాలలో విస్తరించి ఉంది. సుమారు 5 లక్షల జనాభా కలిగిన అభయారణ్యం బడా బాబుల కోరల్లో చిక్కుకొని ఆక్రమణలకు గురై చేపల చెరువులకు అడ్డాగా మారింది. కొల్లేరు అభయారణ్యంలో అక్రమ చేపల చెరువుల కారణంగా వర్షాకాలంలో వచ్చే చిన్నపాటి వరదలకు సైతం కొల్లేరు లంక గ్రామాలు మునిగిపోతున్నాయి. కొల్లేరు ప్రాంతాలలో నివసించే ప్రజలు జీవనోపాధి లేక గ్రామాలను విడిచి ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారు. కేంద్ర ప్రభుత్వం కొల్లేరు ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారి జీవనోపాధికి ఆర్థిక పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతున్నారు. సహజ సిద్ధంగా చేపలు పెంచుకునేందుకు రైతులకు అవకాశం ఇవ్వాలని కొల్లేరు ప్రాంతాల ప్రజలు వేడుకుంటున్నారు.

**1) పేదప్రజలకు అందని ద్రాక్ష గానే కొల్లేరు : మోరు రామరాజు, కొల్లేరు సంఘం నేత..**



కొల్లేరు సరస్సు పేద మత్స్యకారుల పాలిట అందని ద్రాక్షగా మారిందని కొల్లేరు సంఘం నేత మోరు రామరాజు అన్నారు. సాంప్రదాయ వ్యవసాయం మరియు చేపల పెంపకానికి ప్రభుత్వాలు అనుమతి ఇవ్వాలని వరద ముంపునకు గురి అవుతున్న డ్రైన్ల ఆక్రమణలతో తొలగించి కొల్లేరు లో వచ్చిన వరద నీటిని ఉప్పుటేరు ద్వారా సముద్రంలోనికి పంపేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**2) కొల్లేరు ప్రజల వలసలు ఆగాలంటే ఆర్థిక బరోసా ఉండాలిబీ మోరు సుబ్బారావు,మాజీ యంపీపి, ఏలూరు.**



కొల్లేరు సరస్సులో జీవించే మత్స్యకారులకు జీవన ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళు తున్నారని ఏలూరు మాజీ ఎంపీపీ మోరు సుబ్బారావు అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ కొల్లేరు ప్రజల జీవితాలు మాత్రం మారడం లేదని, వారి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక పథకాలను ప్రవేశపెట్టాలని కోరుతున్నారు.

## పెరుగుగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**దెందులూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

ప్రతి పేద కుటుంబానికి వైద్య సేవలను అందించాలని ఉద్దేశంతో కుటుంబ వార్షికోత్సవం 5 లక్షల వరకు ఉన్న అన్ని కుటుంబాలకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా 25 లక్షల వరకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని పెరుగుగూడెం గ్రామ సర్పంచ్ యలమర్తి రేవతి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని పెరుగుగూడెం గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్షలో బాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి180 మందికి వైద్య పరీక్షలు ఉచితంగా మందుల అందజేసి పలువురికి వైద్య సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృపావరం, తాసిల్దార్ వి నాంచారయ్య, ఎంపీడీవో భీమరాజు, ఎంపీటీసీ యలమర్తి బాపూజీ, సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు నల్లూరి వెంకటరామయ్య బాబి, ఈవోపీఆరడీ స్వామి, పంచాయతీ కార్యదర్శి గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడుకు సౌత్ జోన్ అంతర యూనివర్శిటిల జేఎన్టీయూ మహిళా హ్యాండ్ బాల్ జట్టు



**దెందులూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

విద్యార్థులు,చదువుతో పాటుగా క్రీడాల్లో రాణించాలంటూ నిరంతరం క్రమ శిక్షణతో ఆటల్లోని నిబంధనలు, ఆటలో మెలకువలు తెలుసుకుంటూ కఠోర సాధన చేస్తూ ముందుకూ సాగాలని గోపన్నపాలెంలోని హేలాపూర్ ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ అట్లూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం గోపన్నపాలెం పరిధిలోని వేగవరంలోని హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీలో రాజమండ్రికి చెందిన జెఎన్టీయూ యూనివర్శిటి పరిధిలో 5 జిల్లాలోని కాలేజీలలో మహిళా హ్యాండ్బాల్ పోటీలకు టీమ్ ఎంపిక కార్యక్రమం కాలేజీ ఎవో కరుణానిధి ఆధ్వర్యంలో 150 మంది సెలక్షన్స్ లో పాల్గొనగా అందులో హ్యాండ్ బాల్ ఆటలో అత్యంత ప్రతిభ కనబంచిన 16 మంది మహిళా హ్యాండ్ బాల్ జట్టును ఎంపిక చేయడం జరిగిందని హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీ ఎవో కరుణానిధి తెలిపారు. ఎంపికైనా క్రీడాకారులు ఈ నెల 10 వ తేదీ నుండి 14వ తేదీ వరకూ తమిళనాడు సేలంలోని పెరియార్ యూనివర్శిటి లో జరగనున్న సౌత్ జోన్ యూనివర్శిటీ మహిళా హ్యాండ్ బాల్ పోటీల్లో రాజమండ్రి జేఎన్టీయూ జట్టుగా ఎంపికైనా జట్టు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైనా క్రీడాకారులకు పలువురు క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్‌ను కలిసిన ఏఎస్.పి భీమారావు



**భీమవరం, జనవరి 5 (శ్రీచక్ర) :**

పశ్చిమగోదావరి జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ బి. భీమారావు శుక్రవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించిన గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆదేశించారు.

## జనవరి 31న భీమవరంలో ఎమ్మెల్సీలు సదస్సు

- రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్



**భీమవరం, జనవరి 5 (శ్రీచక్ర) :**

శాసనమండలిలో ఎమ్మెల్సీలు పాటించవలసిన విధి, విధానాలపై భీమవరంలో ఎమ్మెల్సీల రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర శాసన మండల చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ తెలిపారు.శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని శాసనమండలి చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ లతో కలిసి ఎమ్మెల్సీల సదస్సు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ మాట్లాడుతూ శాసనమండలి యొక్క విధి, విధానాలు, క్వశ్చన్ అవర్, షార్ట్ డిస్కషన్స్, సభలో సభ్యులు వ్యవహరించవలసిన తీరు, అనుసరించవలసిన నిబంధనలు, సూచనలు, తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎమ్మెల్సీలతో సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సు నిర్వహణకు భీమవరం బివి రాజు కాలేజ్ (విష్ణు కాలేజ్) ను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల క్రిందట ఇటువంటి సదస్సును నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించడానికి ఆలోచన చేయడం జరిగిందన్నారు. సదస్సు నిర్వహణ ప్రాంతంలో బందోబస్తు, పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణ, అతిథులకు ఆహ్వానం, అతిథి మర్యాదలు, స్థానికంగా ఉన్న చర్చి, మసీదు, దేవాలయంలలో దర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్, రాష్ట్ర అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పి.పి.కె రామాచార్యులు, జాయింట్ సెక్రెటరీ విజయ రాజు, సహాయ కార్యదర్శిలు శ్రీనివాసరావు, విశ్వనాథ్, పశ్చిమగోదావరి డిఆర్ఓ బి.శివన్నారాయణ, భీమవరం ఆర్డీవో కె .శ్రీనివాసులు రాజు, మున్సిపల్ కమిషనర్ కె.శ్యామల పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ద్వారా రూ 25 లక్షల వరకు ఉచిత వైద్యం

- చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మొద్దు
- అర్హులైన అందరికీ పింఛన్లు నెలకు 3000
- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్









**వీరవాసరం, జనవరి 5 (శ్రీచక్ర) :**

రాజకీయాల్లో విశ్వసనీయతకు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి మాత్రమే సాధ్యమైందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. నూతన పెన్షన్ల, పెంపు కార్యక్రమం శుక్రవారం వీరవాసరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ను 250 చొప్పున పెంచుకుంటూ మూడు వేలకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రికి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడంలో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని పేర్కొన్నారు. నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా చంద్రబాబు పాలనలో 65 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇస్తామని నిబంధనలు పెట్టారని, కానీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారు కాబట్టి 65 సంవత్సరాల వయోపరిమితిని 60 సంవత్సరాలకు కుదించి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారులు ఎప్పుడు దరఖాస్తులు చేసుకున్న వెంటనే వారికి పరిశీలన అనంతరం కొత్తగా పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వీరవాసరం మండలంలో నూతనంగా 171 పెన్షన్ మంజూరయ్యాయిఅని పేర్కొన్నారు. మండలం మొత్తం మీద 8860 పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జగనన్న చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో అందరూ దృష్టిలో పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా వీరవాసరం గ్రామపంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ: 25 లక్షలు వరకు ఉచిత వైద్యం చేయించుకోవచ్చని పేర్కొన్నారు. పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వైద్య సదుపాయాలు పొందవచ్చు అన్నారు. కొణితివాడ గ్రామంలో ఇళ్ల స్థలాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే జ్యోతి. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి నాగ దుర్గా మల్లేశ్వరరావు, వీరవాసరం గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు, కొంతవాడ గ్రామ సర్పంచ్ భీశెట్టి లక్ష్మి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మండల మానుకొండ ప్రదీప్ కుమార్,కొణితివాడ గ్రామం ఉపసర్పంచ్ నాగరాజు శ్రీనివాసరాజు జడ్పిటిసి మాజీ సభ్యుడు పోలిశెట్టి సత్యనారాయణ, మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్, గొలగాని సత్యనారాయణ, బీసెట్ కోటేశ్వరరావు వైసీపీ కన్వీనర్ కడలి ధర్మారావు, వీరవల్లి శ్రీనివాసరావు బోనం పరమేశ్వరరావు,గూడూరు ఓంకారం, ఎర్రం శెట్టి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్లు మతల కాశీ విశ్వేశ్వరరావు, పొలమూరి బిల్ రాజు, భోగి రెడ్డి శ్రీనివాసరావు, చవాకుల సత్యనారాయణ, గెడ్డం భాస్కరరావు, గుబ్బల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎస్.ఎం బాలికోన్నత పాఠశాలకు ఉచితంగా రెండు వేలు నోటు పుస్తకాలు అందజేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**భీమవరం, జనవరి 5 (శ్రీచక్ర) :**

శుక్రవారం స్థానిక రాష్ట్ర శాసనమండలి చైర్మన్ క్యాంప్ కార్యాలయం నందు పి.ఎస్.ఎం బాలికోన్నత పాఠశాలకు రెండు వేలు నోటు పుస్తకాలను రాష్ట్ర శాసన మండల చైర్మన్ కొయ్యే మోషన్ రాజు సమక్షంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగింది. ఇటీవల రాష్ట్ర శాసన మండల చైర్మన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రజలు, అభిమానులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున నోటు పుస్తకాలను శాసన మండల చైర్మన్ కు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శాసనమండలి చైర్మన్ కోరిన మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వాటిని పిఎస్ ఎం పాఠశాలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలందరికీ అందజేసి సద్వినియోగం చేయాలని తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్, రాష్ట్ర అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పి.పి.కె రామాచార్యులు, డిఆర్ఓ బి.శివన్నారాయణ, ఆర్డీవో కె .శ్రీనివాసులు రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- వికసిత్ భారత్ సంకల్ప ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్ప







**గూడూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

గూడూరు నియోజకవర్గంలో వి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశాన్ని గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన అన్ని పథకాలను పథకాలను ఇంటింటికి వివరించాలన్నారు. జరగనున్న లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోల్ మేనేజ్మెంట్ చేసే విధంగా బూతు స్థాయిలో కార్యకర్తలను బలోపేతం చేసే దిశలో సంస్థాగతంగా తీసుకోవాల్సిన నిర్ణయాలను వివరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశమంతటా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత భారత్ సంకల్ప యాత్ర వివరాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆవాస యోజన, ఉజ్వల యోజన, ఈ శ్రమ యోజన, రైతు భరోసా, ఆయుష్మాన్ భారత్, గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి, గర్భిణీ స్త్రీలకు ఇస్తున్న మాతృ వందన యోజన, ఉపాధి హామీ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రతి పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధుల వినియోగంపై వివరించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తంజా మోహన్, గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణమ నాయుడు, జిల్లా కార్యదర్శి గూడూరు టౌన్ ఇంఛార్జి బిందు మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యువమోర్చ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు, సాయి లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. చెంచు రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి దండు అభిలాష్ రెడ్డి , సీనియర్ బిజెపి నాయకుడు గాలి ప్రకాష్ నాయుడు,టౌన్ యువమోర్చ అధ్యక్షులు శంకర్, జిల్లాఎస్సీ మోర్చ కార్యదర్శి ఎం మహేష్ బాబు, అర్బన్ మండల ఎస్సై మోర్చా అధ్యక్షులు. గంపల గోపికృష్ణ, ఎస్టీ మోర్చ అధ్యక్షులు. బివి సుబ్బయ్య ,చిల్లకూరు మండల అధ్యక్షులు... ఏ. సుబ్రమణ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు వి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మేకల నాగరాజు, ప్రధాన కార్యదర్శి.. సిహెచ్ మురళీకృష్ణారెడ్డి, మందా పెంచలయ్య. చిట్టమూరు మండలాధ్యక్షులు... శ్రీ శరత్ చంద్రారెడ్డి, వాకాడు మండల అధ్యక్షులు వల్లి ప్రసాద్, సీనియర్ బిజెపి నాయకులు పామంచి కృష్ణయ్య, కోట మండల అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు, గూడూరు రూరల్ మండల అధ్యక్షులు... వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు జిల్లాకార్యవర్గ సభ్యులు నర్రా సంజీవ నాయుడు, రత్నం, శివరామరాజు. జిల్లా విస్తారక్ రామి రెడ్డి గారు, నియోజకవర్గ విస్తారక్ వెంకట సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల రెడ్డి పల్లి వద్ద శుక్రవారం జరిగిన వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల సభకు విశేష స్పందన

- భూమన కరుణాకర రెడ్డి, భూమన అభినయ్ మాట్లాడుతున్నంత చప్పట్లతో మార్మోగిన సభ
- భూమన అభినయ్ ని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ముక్తకంఠంతో ప్రకటించిన స్థానికులు

**తిరుపతి, జనవరి 5 (శ్రీచక్ర) :**





ముత్యాల రెడ్డి పల్లి వద్ద శుక్రవారం జరిగిన వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల సభకు విశేష స్పందన లభించింది. సుమారు ఐదు వేల మంది సభకు హాజరయ్యారు. జగనన్న సంక్షేమ పథకాలు, తిరుపతి అభివృద్ధి గురించి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి వివరిస్తుంటే... చప్పట్లు,కేరింతలతో సభ మార్మోగిపోయింది. జగనన్నకు తామంతా మద్దత్తు ఇస్తామంటూ స్థానికులు చేతులెత్తి, ముక్తకంఠంతో ప్రకటించారు. అవ్వా తాతలకు పెరిగిన మూడు వేల రూపాయల పించన్ అందజేసిన తర్వాత, భూమన అభినయ్ ని గజ మాలతో సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకంటే వంటి కార్యక్రమాలతో పాటు, వైఎస్సార్ పించన్ కానుక సభలు, ఇటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు వంటి వరుస కార్యక్రమాలతో భూమన కరుణాకర రెడ్డి, భూమన అభినయ్ నిత్యం ప్రజల్ల మధ్యే పర్యటిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.వైఎస్సార్ సీపీలో శ్రేణుల్లో జోష్ పెంచుతున్నారు.

# నాయుడుపేట రూరల్ నందు నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజీవయ్య..!

**నాయుడుపేట ప్రతినిధి, జనవరి 5 (శ్రీచక్ర) :**

నాయుడుపేట రూరల్లో 54 మంది నూతన పెన్షన్ దారులు. సంజీవయ్యను ఘనంగా సన్మానించిన వైసీపీ నేతలు.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ..పింఛన్ పెంపు మాట నిలబెట్టుకున్నారని సూళ్లురుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. నాయుడుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం నూతన పింఛన్లు అందజేశారు. నాయుడుపేట రూరల్ నందు నూతనంగా 54 పింఛన్లు మంజురైనట్లు తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికేచెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, మండల కన్వీనర్ తంబ్బిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, జలదంకి విజయబాబు, కౌన్సిలర్ పాపా రెడ్డి చంద్రారెడ్డి, గంధవల్లి సిద్దయ్య, ఈద రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.








# ఇచ్చిన మాట ప్రకారం నేడు పెంచి ఇస్తున్న పెన్షన్

**వరదయ్యపాలెం, జనవరి 5 (శ్రీచక్ర) :**



సత్యవేడు నియోజకవర్గ వరదయ్యపాలెం మండలంలో ఈరోజు శుక్రవారం రెండు గంటలకు వరదయ్యపాలెం ఎంపీడీవో కార్యాలయం ఆవరణ వద్ద నందు నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం మరియు పెంచిన ఇస్తున్న వైయస్సార్ పెన్షన్ కానుకను సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిమూలం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవ్వ తాతల వికలాంగుల వితంతువుల సంతోషమైన జీవితం గడపడమే లక్ష్యంగా వారి జీవన ప్రమాణంలో మార్పు తీసుకువచ్చే విధంగా వైయస్సార్ పెన్షన్ కానుకను నేడు ఇచ్చిన మాట ప్రకారం రూ. 3000 రూపాయలకు పెన్షన్ కానుకను రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. వరదయ్యపాలెం ఎంపీపీ పద్మప్రియ భర్త దామోదర్ రెడ్డి,మాట్లాడుతూ పెన్షన్ కానుక పథకంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ వరకు పెన్షన్ సొమ్మును పెంచుతూ పోయినట్టు గుర్తు చేశారు.అలాగే రేషన్ కోసం రేషన్ షాపుల వద్ద పడి కాపులు కాకుండా ఇండ్ల వద్దకే డోర్ డెలివరీ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆసరా,చేయూత వంటి వినూత్న పథకాలు అమలు చేయడం వల్ల అర్హులందరూ లబ్ధి పొందుతున్నట్టు ఆమె చెప్పారు.వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి, మాట్లాడుతూ మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కిందన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో అందిస్తున్న 3000 రూపాయలు పెన్షన్ సొమ్ము ఇతర రాష్ట్రాల్లో లేదన్నారు.తదనంతరం పలువురు నూతన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పెన్షన్ సొమ్ము అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోశ్రీకాళహస్తి బోర్డ్ మెంబర్ పెద్దిరెడ్డి మల్లికార్జున రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి,వైస్ ఎంపిపి బొప్పన పద్మావతి,జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చిన్నా, వినోద్ యాదవ్, యస్ సి సెల్ కన్వీనర్ బందిల సురేష్, పాల సుబ్రమణ్యం రెడ్డి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు చంద్ర రెడ్డి, సర్పంచులు,దుడ్డు వేణు,వీరభద్రం,జ్యోతి, పాండురు ఎంపిటిసి, చిన్న పాండురు శ్యామల సుబ్రమణ్యం, తొండురు రమణయ్య, శివ, ఎంపిడిఒ సుబ్రమణ్యం రాజు, తహశీల్దార్ గౌరీ శంకర్, సింగిల్ విండో ప్రెసిడెంట్ హరిబాబు రెడ్డి, ఎస్సై నాగార్జునరెడ్డి, ఏ ఎస్ ఐ షన్ముగం, సాయిబాబా, సీనియర్ అసిస్టెంట్ మురళి కృష్ణ,ఇఓపిఆర్డి చిరంజీవి, వక్ఫ్ బోర్డు అబ్దుల్లా, సర్పంచ్ జ్యోతీ, కాంబాకమ్ సర్పంచ్ దీప, శ్రీధర్ రెడ్డి సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ మరియు గృహ సారథులు పాల్గొన్నారు.

# బాధ్యతారాహిత్యం... అట్టడుగున రాయలపురం

- రోగాలతో అల్లాడుతున్న జనం... అయినా పట్టించుకోని పాలకులు
- టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి

**చంద్రగిరి, జనవరి 5 (శ్రీచక్ర) :**





పదవి బాధ్యతలు చేపట్టి నాలుగున్నర ఏళ్లు గడిచాయి. అయినా అభివృద్ధి పై మాత్రం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సీతకన్నేశారు. ఆయన బాధ్యతారాహిత్యం కారణంగా చంద్రగిరి మేజర్ పంచాయతీకి పక్కనే ఉన్న రాయలపురం పంచాయితీ అభివృద్ధిలో అట్టడుగున స్థాయికి చేరుకుందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు.'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని " "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ " కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె చంద్రగిరి మండలం, రాయలపురం పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రాయలపురం పంచాయితీని ఏళ్ల తరబడి డ్రైనేజీ సమస్య వేధిస్తోందని గ్రామస్తులు పులివర్తి సుధారెడ్డి కి చెప్పారు. దోమలు స్వైరవిహారం చేయడంతో తరచూ రోగాల బారిన పడుతున్నామని అన్నారు. గతంలో రెండు సార్లు పర్యటించి మురుగు కాలువ నీటి సమస్య పరిష్కారించాలని విజ్ఞప్తి చేశాం. అయినా అధికారులు స్పందించలేదు. రాబోయేది తెలుగుదేశం పార్టీనే అని ఖచ్చితంగా సమస్యకి పులివర్తి నాని పరిష్కారం చూపుతారని ఆమె అన్నారు. సైకిల్ గుర్తు కు ఓటు వేసి పులివర్తి నానిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమ్మెతో పేరుకుపోయిన చెత్త



**గూడూరు రూరల్, జనవరి 5 (శ్రీచక్ర) :**

వ్యాపించనున్న అంటు రోగాలు వ్యక్తిగత పారిశుద్ధ్య నిర్మూలనకు పట్టణ ప్రజల సహకరించాలి. చెత్తను తొలగించేందుకు ట్రాక్టర్లను సిద్ధం చేసిన కమిషనర్ స్వయంగా చీపురు పట్టి వీధులు చిమ్మిన కమిషనర్ కోర్ట్ సెంటర్లో చెత్త ఎతుతున్న సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పారిశుద్ధ్య కార్మికుల సమ్మెతో గూడూరు పట్టణమంతా చెత్తతో నిండిపోయి పారిశుధ్యం పడకేసింది దీంతో అంటు రోగాల బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అంటు వ్యాధులు సోకి ఆస్పత్రులు పాలు అవుతున్నారు. అయితే ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించేంతవరకు వారు చేస్తున్న సమ్మె ఆగేలా లేదు గూడూరు పట్టణంలోని అన్ని సచివాలయాల పరిధిలోని సానిటరీ సెక్రటరీ వార్డుల్లో తిరగాలంటేనే ప్రజల నుండి ఎదురు దాడులు జరుగుతాయని భయపడుతున్నారు ఈ క్రమంలో గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు చొరవ తీసుకొని పట్టణంలో పారిశుద్ధ్యం పరిశుభ్రతకు స్వయంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి చీపురు పట్టి వీధులు చిమ్మడం విశేషం అదేవిధంగా పట్టణంలో అధికంగా చెత్త పేరుకుపోయిన చోట ట్రాక్టర్లతో ప్రైవేట్ కూలీలతో కమిషనర్ చెత్త తొలగించి పరిశుభ్రతకు ప్రయత్నం చేస్తున్నారు. శుక్రవారం ఉదయాన్నే రెండో పట్టణంలోని కోర్టు సెంటర్, మహాలక్ష్మి వీధి మాలవ్య నగర్ సెంటర్లోని వినాయకుడి గుడి వద్ద కమిషనర్ ట్రాక్టర్లను పెట్టి చెత్త తొలగించేందుకు సిద్ధం చేస్తున్నారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించే పారిశుద్ధ్య నిర్మూలనకు చొరవ తీసుకోవాలన్నారు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల సమ్మె ముగిసేంతవరకు పట్టణ పరిశుభ్రతకు స్వచ్ఛంద సంస్థలు ప్రజా సంఘాలు ముందుకు వస్తే తమ సిబ్బందితో కలిసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేస్తామన్న గూడూరు పురపాలక సంగ కమిషనర్.

# చెందోడు పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం



- రెండో విడత జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన

**కోట, జనవరి 5 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని చెందోడు పంచాయతీలో రెండో విడత జగనన్న సురక్ష కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పలు వైద్య సేవలు ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి చెందోడు పంచాయతీ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని పలు వ్యాధులకు చికిత్స లు చేసుకుని మందులను తీసుకోవడం జరిగింది.ఈ వైద్య సేవల్లో చిట్టేడు పిహెచ్సి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో కంటి వైద్యులు వంజివాక.రమేష్ పలువురికి కంటి పరీక్షలు చేసి శుక్లాలుకు చెందిన మందులను,అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేసే విధంగా లిస్టును తయారు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెందోడు సర్పంచ్ దేవారెడ్డి మాధవి,ఎంపీడీవో భవాని,పంచాయితీ సెక్రటరీ కిరణ్ కుమార్,ఎంపీటీసీ పద్మ,వైద్యులు,సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి మరో అవకాశం కల్పిస్తాం

- గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి.వరప్రసాద్ రావు

**కోట, జనవరి 5 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి మరొక అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి. వరప్రసాద్ రావు అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్పరెన్స్ హాల్ నందు స్థానిక ఎంపీడీవో భవాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ పెన్షన్ కానుక సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జనవరి నెల నుండి పెంచిన పెన్షన్ 3 వేల రూపాయల నగదును పలువురు పింఛన్దారులకు ఎమ్మెల్యే,పలువురు వైసీపీ నాయకుల చేతులమీదగా అందజేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైసీపీ పాలనలో వాలింటిర్లు కృషి ఎంతో ఘన నియమైనదని వాలంటీర్లను కొనియాడారు. అంతేకాకుండా దేశంలో మూడు వేల రూపాయల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏదైనా ఉందంటే అది మన రాష్ట్రమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ లెవెల్ డెవలప్మెంట్ అధికారిణి వాణి,ఎంపీడీవో భవాని,కోట బిట్ 2 ఎంపీటీసీ షేక్.మొబీన్ భాష, మాజీ జెడ్పిటిసి ఉప్పల. ప్రసాద్ గౌడ్,కేశవరం సర్పంచ్ భర్త శ్రీరామ్ గురు స్వామి,మాజీ చిట్టేడు సొసైటీ చైర్మన్ ఉలవకాయల.ప్రసాద్, సీనియర్ వైసీపీ నాయకులు నరమాల రమణయ్య, రాయపు.రవీంద్ర,కనుపూరు జగదీష్,పంచాయతీ సెక్రటరీలు,సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో ఉధృతంగా అంగన్‌వాడీల నిరసన



**కోట, జనవరి 5 (శ్రీచక్ర) :**

కోట మండలంలో స్థానిక అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం వద్ద 25వ రోజు శుక్రవారం కూడా సిఐటియు జెండాలతో ఉధృతంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 రోజుల నుండి నిరసన వ్యక్తం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదని వాపోయారు. ఇప్పటికైనా తమ ఆవేదనలను అర్థం చేసుకునే రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లకు పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల కార్యదర్శి పద్మలీలమ్మ, సరోజిని,తదితర అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యానగర్ గాంధీ బొమ్మ వద్దట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాం


- కోట ఎస్సై పి.నాగబాబు వెల్లడి



**కోట, జనవరి 5 (శ్రీచక్ర) :**

కోట మండలంలో ప్రధానమైన విద్యానగర్ గాంధీ బొమ్మ ,కోట గాంధీ బొమ్మ, కోట క్రాస్ రోడ్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని కోట ఎస్ఐకి నాగబాబు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం విద్యానగర్లోని గాంధీభవన్ వద్ద ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేయడం జరిగింది. అంతేకాకుండా ప్రతిరోజు ప్రధానమైన చోట్ల ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బంగారు తిరుచ్చిపై ఊరేగిన అలిమేలుమంగమ్మ



**తిరుచానూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు తిరుచ్చి పై కొలువుదీరి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్,ఏవిఎస్వో శైలేంద్ర బాబు, ఏఈవో రమేష్, సూపర్డెంట్ శేషగిరి, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, విఐ రామ్మోహన్, ఇన్స్పెక్టర్లు గణేష్, సుభాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా ఓం శక్తి అమ్మవారి మాలధారణ పూజలు

- పాల్గొన్న డాలర్స్ దివాకర్ రెడ్డి
- డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపిన కె. వేణు యాదవ్









**తిరుపతి రూరల్, జనవరి 5 (శ్రీచక్ర) :**

తిరుపతి రూరల్ గాంధిపురం పంచాయతీ శ్రీనగర్ కాలనీలోని ఓం శక్తి, సిద్దేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఓం శక్తి మాలధారణ భక్తులు అత్యంత వేడుకగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాలోన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, దివాకర్ రెడ్డి అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.ఆలయంలో ఉదయం అమ్మవారికి అంబలి,అనంతరం సుమంగళి పూజ,మధ్యాహ్నం అన్నదానం,సాయంత్రం అమ్మవారి ఊరేగింపు, గెరిగ మహోత్సవం రాత్రి ఉంజల్ సేవ విశేషంగా జరిగాయి. హేమలత కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించిన స్థానిక మహిళలు సుమారు 500 మంది అత్యంత భక్తి శ్రద్ధలతో ఓం శక్తి మాలధారణ చేసి, ఓం శక్తి మాల ధారణ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డాలర్స్, దివాకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే అమ్మవారి పూజలో తాను పాల్గొనడం మహా భాగ్యమన్నారు. కాలనీవాసులు సాంప్రదాయం, సంస్కృతిని ఆచరిస్తూ హిందుత్వాన్ని చాటేలా,ఎంతో భక్తి శ్రద్ధలతో మాల ధారణ దీక్ష చేపట్టి అమ్మవారిని కొలవడం అభినందనీయమన్నారు. భక్తులందరికీ అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కాగా సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రత్యేక రథంపై కొలువు తీర్చి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అడుగడుగునా భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఊరేగింపు అనంతరం ఆలయ ఆవరణలో ఓం శక్తి అమ్మవారి ఉంజల్ సేవ వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త,కమిటీ సభ్యులు గంగాధర,హేమలత, రూపేష్, నవీన్,మహిళా భక్తులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా సూళ్లపేట మండలం వైఎస్ఆర్సిపి సులూరుపేట ఉపాధ్యక్షులుగా ఎర్రం మనోజ్ కుమార్ కోటపోలూరు

**సూళ్లూరుపేట ప్రతినిధి, జనవరి 5 (శ్రీచక్ర) :**



తెలుగు ముద్దుబిడ్డ ఆశ జ్యోతి బడుగు బలహీన వర్గ నాయకుడు ప్రతిభవంతుడు విద్యవంతుడు శ్రీమంతుడు అందరి దగ్గర కోట పోలూరు లో గ్రామంలో అందర్నీ కలుపుకొని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన అన్న ఎర్రం మనోజ్ కుమార్ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కలిసి అండగా నిలిచి మన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు సులూరుపేట శాసనసభ సభ్యులు మరియు సులూరుపేట ఎంపీపీ అనిల్ రెడ్డి సారధ్యంలో నన్ను నామీద సూళ్లూరుపేట రూరల్ ఉపాధ్యక్షులుగా నన్ను నియమించిన దానికి సులూరుపేట శాసనసభ్యులకు కిలివేటి సంజీవయ్యకి మరియు అల్లూరు అనిల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## అంగన్‌వాడీ కేంద్రాలకు బియ్యం చేరవేయాలి

**బాలాయపల్లి, జనవరి 5 (శ్రీచక్ర) :**



మండలంలో ఉన్న 72 అంగనవాడి కేంద్రాలకు బియ్యం చేరవేయాల్సిన బాధ్యత విఆర్ ఓల పైన ఉందని తాహసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో అంగనవాడి కేంద్రాలకు బియ్యం చేరవేసేందుకు వీఆర్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అంగనవాడి కేంద్రంలో మధ్యాహ్న పథకం భోజనం నిర్వహించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగనవాడి కేంద్రంలో బియ్యం కొరత లేకుండా చూసుకోవాలన్నారు. అంగనవాడి కేంద్రంలో పిల్లలు, గర్భవతులు బాలింతలో సంకిన బట్టి వారికి అందించాల్సిన రేషన్ అందించాలని తెలిపారు. ఈ విషయంలో వీఆర్ ఓలు బాధ్యతగా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పూర్ణ డిప్యూటీ తాసిల్దార్ శిరీష వీఆర్ ఓలు తదితరులు పాల్గొన్నారు.

## చెందోడు పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా

- చెందోడు పంచాయతీ సర్పంచ్ దేవా రెడ్డి మాధవి వెల్లడి



**కోట, జనవరి 5 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చెందోడు పంచాయతీని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని చెందోడు సర్పంచ్ దేవా రెడ్డి మాధవి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని చెందోడు పంచాయతీలో ఏర్పాటు చేసిన రెండో విడత జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీకి విడుదలైన నిధులు ద్వారా ఆర్.బి.కే కేంద్రాలు, సిమెంట్ రోడ్లు,డ్రైనేజీ,అన్నీ వీధుల్లో స్ట్రీట్ లైట్లును ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా చెందోడు పంచాయితీలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికుల చేత చెందోడు దళితవాడ,వడ్డే పాలెం, సాయిబాబా గుడి, విద్యానగర్ సెంటర్, కొత్తపాలెం రోడ్డు,ప్రకాశం కాలనీ,నీలగిరి కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, విజయకాలనీ,ఆంధ్ర బ్యాంకు కాలనీ,టిటిడి కళ్యాణ మండపంలోని వీధులు మొత్తం శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి దశల వారీగా బ్లీచింగ్, పిచ్చకారి చేస్తున్నామని గుర్తు చేశారు. అంతేకాకుండా రానున్న ఎన్నికల్లో వైయస్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మరలా మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ మీ పవిత్రమైన ఓటును వైసీపీ పార్టీకి వేసి గెలిపించాలని కోరారు.

## అమ్మవారి సేవలో కే.జి.ఎఫ్.చిత్ర విలన్ రామచంద్ర రాజు



**తిరుచానూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని కే.జి.ఎఫ్.చిత్ర విలన్ రామచంద్ర రాజు శుక్రవారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఏవిఎస్వో శైలేంద్ర బాబు, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ శేషగిరి, వి.ఐ. రామ్మోహన్, ఇన్స్పెక్టర్ అశోక్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# స్వచ్ఛ సర్వేక్షన్లో తిరుపతికి నేషనల్ అవార్డ్ - కమిషనర్ హరిత

**తిరుపతి, జనవరి 5 (శ్రీచక్ర) :**



తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కి స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగా జాతీయస్థాయిలో అవార్డ్ రావడం జరిగిందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో జరిగిన పోటీలలో తిరుపతి జాతీయస్థాయిలో అవార్డు పొందిందని, ఈ నెల 11వ తేది డిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డ్ అందుకోవడం జరుగుతుందన్నారు. ఈ అవార్డ్ రావడానికి ముఖ్యంగా తిరుపతి నగర ప్రజల సహకారం ఎంతో ఉపయోగ పడిందని, మరోవైపు మునిసిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది పని తీరు వలన, ఇంకో వైపు కౌన్సిల్ సహకారం వలన, అదేవిధంగా నగరపాలక సంస్థ సిబ్బంది, అధికారుల సహకారంతో ముందుకు వెల్లడం జరిగిందని, వీరందరికి ప్రత్యేక అభినందనలని కమిషనర్ హరిత తెలిపారు.

# ఈసారి విజయం మనదే..

- 25 సంవత్సరాల చరిత్ర తిరిగి రాయబోతున్నాం
- అవిలాల పంచాయితీ రూపురేఖలు మార్చి చూపిస్తా
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి"పులివర్తి నాని" ధీమా









**తిరుపతి, జనవరి 5 (శ్రీచక్ర) :**

2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి కోటపై పసుపు జెండా ఎగరడం ఖాయమని, భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నట్లు ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని..."మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని""బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ " కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరుపతి రూరల్ మండలం, అవిలాల పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు. తిరుపతి నగరానికి ఆనుకుని ఉన్న అవిలాల గ్రామ పంచాయితీలో సమస్యలు ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయని పులివర్తి నాని అన్నారు. ఆశించిన మేరకు పంచాయితీ పారిశుద్ధ్యం విషయంలో వెనుకబడి పోగా, దానికి తగిన పురోగతి కనిపించకపోవడంతో ప్రజలు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. వైసీపీ అధికారం చేపట్టి నాలుగున్నర ఏళ్లు గడుస్తున్నా ప్రజల బతుకులు మాత్రం మారడం లేదని వాపోయారు. సమస్యలు పరిష్కారించాల్సిన ఎమ్మెల్యే మొఖం చాటేస్తున్నారని అన్నారు. పంచాయితీలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఆరోపించారు. వర్షాకాలంలో సరైన డ్రైనేజీ లేక నీళ్లు నిలవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఒక్క అవకాశం ఇస్తే అవిలాల పంచాయితీ రూపురేఖలు మారుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనకు మూలస్థంభాలు పాత్రికేయులు





- యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగా రవిరాఘువేంద్ర
- ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్లకు రూ. 50వేలు విరాళం
- ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు ఫోరం సహకారం ఉంటుంది
- చెడును బహిర్గతం చేసే పాత్రికేయులు మంచిని ప్రోత్సహించాలి
- ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు 40 మందికి ఫోరం ఆధ్వర్యంలో ఘన సన్మాన

**గూడూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

సమ సమాజ స్థాపనకు మూలస్థంభాలు పాత్రికేయులేనని ఏస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగా రవి రాఘవేంద్ర అన్నారు. శుక్రవారం పెద్ద మసీదు వీధిలోని యునైటెడ్ ఫోరం కార్యాలయంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రెండు వేర్వేరు అసోసియేషన్లను ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు ఫోరం తరపున సహకారం అందిస్తామన్నారు. అందరినీ ఒకే వేదికపై కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కోసం యూనియన్లను ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కత్తిపోటు కంటే కలం పోటు, స్టన్ గన్ కంటే పెన్ గన్ గొప్పవన్నారు. ఇచ్చిన మాట మేరకు ఫోరం తరపున 50వేలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంక్షేమ నిధికి అందిస్తున్నట్లు తెలిపారు. ఫోరం ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాకాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాత్రికేయులు కలిసికట్టుగా ముందుకెళ్లాలని సూచించారు. ఫోరం బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పొట్టేళ్ల పెంచలయ్య యాదవ్ మాట్లాడుతూ స్వతంత్రంగా ఎదగడం వేరు సమూహంగా ఎదగడం వేరన్నారు. సమూహంగా ఉంటే హక్కులు సాధించుకోగలమన్నారు. విలేకరులు సమాజంలో చోటుచేసుకునే అవినీతి అక్రమాలను ఎలా బయటపెడుతారో అలాగే నీతి నిజాయితీతో సమాజం కోసం పనిచేసే వారిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్. జమాలులల్లా మాట్లాడుతూ ఫోరం ఏర్పడినప్పటినుండి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతోందన్నారు. చైతన్య యాత్రల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలలో రాజకీయ, సామాజిక చైతన్యం కోసం యునైటెడ్ ఫోరం చేసిన కృషి అభినందనీయమన్నారు. స్వార్థ రహిత సేవలు ప్రజల మనసులను ఆకట్టుకుంటాయనడంలో ఎటువంటి సందేహం లేదని ఫోరం సేవలను కొనియాడారు. ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు ఎం. ప్రభుదాస్ మాట్లాడుతూ వార్తలు, ప్రకటనలు సేకరించే క్రమంలో విలేకరులు నిత్యం పరుగులు తీస్తుంటారని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను సన్మానించేందుకు ముందుకొచ్చిన యునైటెడ్ ఫోరం సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. మెమెంటోలతో పాటు 50వేల రూపాయల నగదును రెండు యూనియన్లకు ఫోరం జాతీయ అధ్యక్షులు చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు గూడూరు గోపాల్, సాంబమ్మ, వెంకటేశ్వర్లు, మణి, అయ్యప్ప, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు షేక్. జమాలుల్లా, శివ కుమార్, ఉడతా శరత్ యాదవ్, ప్రభుదాస్, పర్చూరు బాలకృష్ణ, సుబ్రమణ్యం, గుమ్మడి అనిల్ కుమార్, భవానీ ప్రసాద్, శశిధర్, యాక్ట్ శ్రీను, సలీం, మంగళపూరు శ్రీనివాసులు, కృపానిధి, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఇంటా అభిమానం.. లబ్ధిదారుల్లో సంతోషం..

- గడప గడపలో సంక్షేమ వెలుగులు
- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం





**చంద్రగిరి, జనవరి 5 (శ్రీచక్ర) :**

ప్రతి ఇంటా ఎనలేని అభిమానం.. సంక్షేమ పథకాల లబ్దిదారుల గుండెల్లో నిండుకున్న సంతోషం.. పల్లెల ప్రగతిపథంతో పెరుగుతున్న ఆదరణ.. మంగళ వాయిద్యాలు, కర్పూర హారతులతో ఘన స్వాగతాలు.. పార్టీ శ్రేణుల సన్మానాలు, సత్కారాలు, జేజేలు మధ్యన సాగిన గడపగడపకు మహా పాదయాత్రకు పల్లె జనం నీరాజనాలు పలికారు. చంద్రగిరి పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. ప్రతి ఇంటా లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన సంక్షేమ జాబితాను అందించి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. హర్షిత్ రెడ్డి రాకతో ఆ ఇంటి సభ్యులు చిరునవ్వుతో ఆహ్వానిస్తూ సంక్షేమ సారథి వెంట నడుస్తూ మోహిత్ రెడ్డిని తప్పకుండా ఎమ్మెల్యేను చేస్తామని మాట ఇచ్చారు. గడప గడపకు తిరుగుతున్న క్రమంలో కొంత మంది మహిళలు హర్షిత్ రెడ్డిని ఇంటిలోనికి ఆహ్వానించగా కుటుంబీకులతో మమేకమై కష్టాలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేలా శ్రద్ధ తీసుకోవడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హర్షిత్ రెడ్డి రాక కోసం పెద్ద ఎత్తున జనం వేచి చూడటమే కాకుండా పూలపై నడిపించుకుని తీసుకు వెళ్లడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గడప గడపలో సంక్షేమ వెలుగులు ప్రతి గడపలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండుకుందని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడించారు. ప్రతి ఇంటా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించడమే కాకుండా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. జగనన్న తమ జీవితాల్లో వెలుగులు నింపితే ప్రాణాలు కాపాడింది మాత్రం చెవిరెడ్డేనని ఆయన బిడ్డ మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని, వాలంటీర్ల వ్యవస్థ వల్ల తమకు సకాలంలో పింఛన్లు, సంక్షేమ పథకాలు అందుతున్నాయని అత్యధిక శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# విద్యా ప్రదాత సీఎం జగన్ ఎస్వీయూ వైఎస్సార్ స్టూడెంట్స్..

- 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**తిరుపతి రూరల్, జనవరి 5 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సీఎం జగన్ విద్యా ప్రదాతగా నిలుస్తున్నారని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్వీయూ వైఎస్సార్ స్టూడెంట్స్ విభాగం అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ ప్రక్రియ తుమ్మలగుంట తుడా ఛైర్మెన్ నివాసం వద్ద జరిగింది. తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం జగనన్న విద్యా పథకాలను ప్రవేశ పెట్టారు. విద్యా దీవెన, వసతిదీవెన. అమ్మ ఒడి, ఫీజు రీయంబర్స్ మెంట్, విదేశీ విద్యా దీవెన, సివిల్ సర్వీస్ ప్రోత్సాహక పథకం వంటి పథకాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. విద్యార్థులు అందరూ ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం ముని ,నాగేంద్ర, మనోజ్, బోస్, ప్రణదీప్, శివ ,పవన్ ,హరి, సాయి, గౌతమ్ ,చందు, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రను అడ్డుకున్న అంగన్వాడీ కార్యకర్తలు

- తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ గురుమూర్తికి వినతి పత్రం ఇచ్చిన అంగన్వాడి కార్యకర్తలు

**వెంకటగిరి, జనవరి 5 (శ్రీచక్ర) :**



వెంకటగిరి నుండి బయలుదేరిన సామాజిక సాధికార బస్సు యాత్రను వెంకటగిరి లో ఐ సి డి సి కార్యాలయం కూడలి వద్ద అంగన్వాడి కార్యకర్తలు సామాజిక సాధికార బస్సు యాత్రను అడ్డుకోవడంతో తిరుపతి ఎంపీ గురుమూర్తి కి అంగన్వాడి కార్యకర్తలు వినతి పత్రం ఇచ్చి వాళ్ల సమస్యలను ఎంపీ కి తెలిపారు. అదే క్రమంలో పోలీసులకు అంగన్వాడీ కార్యకర్తలకు స్వల్ప తోపులాటలు ఎంపీ గురుమూర్తి అంగన్వాడి కార్యకర్తలతో మాట్లాడుతూ మీ సమస్యని సీఎం దృష్టికి తీసుకు వెళ్తున్న అన్నారు.

# జగనన్న పాలన.. చిరస్మరణీయం..





- చంద్రగిరిలో మోహిత్ రెడ్డికి పెరుగుతున్న ఆదరణ
- తన బిడ్డను గెలిపించాలంటూ చెవిరెడ్డి లక్ష్మీ అభ్యర్థన

**తిరుపతి రూరల్, జనవరి (శ్రీచక్ర) :**

జగనన్న పాలన.. చెవిరెడ్డి ముందుచూపుతో చంద్రగిరి నియోజకవర్గ రూపురేకలు మారాయని.. చంద్రగిరి చరిత్రలో జగనన్న పాలన చిరస్మరణీయంగా నిలుస్తుందని.. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టు గ్రామంలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో పాల్గోన్న ఆమె ప్రతి ఇంటికీ వెళ్లి తన బిడ్డ మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ అభ్యర్థించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. అనునిత్యం చంద్రగిరి ప్రజల సంక్షేమం కోసం క్రుషి చేశారని, కరోనా వంటి కష్టం వచ్చినా.. వరదలు వంటి విపత్తు వచ్చినా.. ఎవ్వరికి ఏ ఆపద వచ్చినా సరే నేనున్నాను అంటూ అండగా నిలిచారంటూ ప్రజలకు గుర్తు చేశారు. అంతేకాదు పండుగలు వచ్చినా పర్వదినాలు వచ్చినా తన కుటుంబ సభ్యులకంటే ఎక్కవగా ప్రజలకు ఏదో ఒకరకంగా సాయం చేస్తూ ప్రతి ఇంటికీ ఓ పెద్ద దిక్కుగా నిలిచే మంచి మనస్సున్న వ్యక్తిగా అక్కడి పల్లె ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి చేసిన మేలుకు రుణం తీర్చుకోవాలంటే ఆయన బిడ్డను ఎమ్మెల్యేగా చేయడం ఒక్కటే మార్గమన్న ఆలోచనకు వచ్చినట్లు బహిరంగంగా చెబుతున్నారు.అంతటా.. అపూర్వ స్వాగతం... గడపగడపకు వెళ్లిన చెవిరెడ్డి లక్ష్మీకి ప్రతి ఇంటా అపూర్వ స్వాగతం లభించింది. రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివ్రుద్ధి పనులు చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి తమ ఇంటి వద్దకు రాగానే కర్పూర హారతులతో సాదర స్వాగతం పలికారు. పలుచోట్ల గ్రామస్తులు శివార్లకు చేరుకుని పూల వర్షం కురిపిస్తూ గ్రామంలోకి తీసుకువచ్చారు. గ్రామ దేవతలకు పూజలు చేసిన తర్వాత ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లిన లక్ష్మీ జగనన్న సంక్షేమం, చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేస్తూ కరపత్రాలను ప్రతి ఇంటికీ అందించారు.

## సామాజిక సాధికార బస్సు యాత్ర

- జగనన్న ముఖ్యమంత్రి పేదలకు సంక్షేమ పథకాలే
- నియోజకవర్గ పరిధిలోని రాపూర్ లో బహిరంగ సభ బైక్ ర్యాలీ




**వెంకటగిరి, జనవరి 5 (శ్రీచక్ర) :**

వెంకటగిరి ,డక్కిలి లలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మీడియా చైర్మన్ సినీ నటుడు అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ బీసీలకు పెద్దపీట వేశారని, వారి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. ప్రజల బలంతోనే వైసీపీ పార్టీ ముందుకు వెళుతుందని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజాదరణ పొందుతూ ముందుకు వెళ్లడంతో పాటు ఆ పథకాలలో కొన్ని సడలించారు చేయబోతున్నారని తెలియజేశారు. ఎమ్మెల్సీలు సుజాత, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నారని తెలిపారు. నిరుపేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వైసిపి పరిపాలన తోనే అభివృద్ధి చెందుతారని తెలియజేశారు . మనమందరం కలిసికట్టుగా ఉంటూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని అఖండ మెజారిటీ తో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని తెలిపారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి మీకు చెప్పాల్సిన అవసరం లేదని ప్రతి కుటుంబంలో సంక్షేమ పథకాలు లబ్ధి పొంది ఉన్నారని ఆ విషయాన్ని మర్చిపోకూడదని సంక్షేమ పథకాలు కావాలంటే జగనన్న రావాలని తెలియజేశారు. ఎమ్మెల్సీ ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నారు. ఎమ్మెల్సీ మేరకు మురళీధర్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుకి ఈ పథకాలు గుర్తు రాలేదని అన్నారు జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్తుంటే గతంలో సంక్షేమ పథకాలు ఇస్తే రాష్ట్రం అభివృద్ధి జరగదు అంటూ అన్న చంద్రబాబు అబద్ధపు మేనిఫెస్టో లో సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పడం నమ్మే మాటలు కాదని ప్రజలు మీ మాట నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు.

## కొనసాగిన అంగన్వాడీ కార్మికుల సమ్మెః పొర్లు దండాలు పెట్టి నిరసన అంగన్‌వాడీలు



**వెంకటగిరి, జనవరి 5 (శ్రీచక్ర) :**

వెంకటగిరి అంగన్వాడీ కార్మికుల చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 25 రోజుకు చేరింది. పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వెంకటగిరి ప్రాజెక్ట్ అధ్యక్షులు ఏ మంజుల వెంకటగిరి మండల అధ్యక్షులు ప్రాజెక్టు లీడర్స్ సుభాషిని, జ్యోతి ,ఉమా, మాట్లాడుతూ 25 రోజుల నుండి అంగన్వాడీలు సమ్మె చేస్తూ ఉంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వేతనాలు పెంచకుండా సమస్య పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉందని అన్నారు. అంగన్వాడీలు డ్యూటీలకు వెళ్లకపోతే తొలగిస్తాము తీసేస్తాము అనే బెదిరింపులు ఆపి వేతనాలు పెంచి గ్రాడ్యుటి అమలు చేసి సమ్మె విరమింపు చేయాలని అన్నారు. అంగన్వాడీలను నిర్బంధాలకు గురిచేసిన ప్రభుత్వాలుని కాలగర్భంలో కలిపేసిన చరిత్ర అంగన్వాడీలదని అన్నారు. అంగన్వాడీలను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలు ఆక్రోశానికి గురి కాక తప్పదని అన్నారు . అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా ఉంటే సమ్మె విరమించేది లేదని అన్నారు. కార్మిక వర్గం పట్ల మొండిగా వ్యవహరించిన ప్రభుత్వాల్ని గద్దె దించి ఇంటికి సాగనంపిన చరిత్ర కార్మిక వర్గం దని అన్నారు. వేతనాలు పెంచి ఇతర సమస్యల పరిష్కారం చేసి అంగన్వాడీలకి అనుకూలంగా తయారవుతారా వారి సమస్యలు పరిష్కారం చేయకుండా మొండిగా వ్యవహరించి అంగన్వాడీలకు వ్యతిరేకంగా తయారవుతారో ఈ ప్రభుత్వమే తేల్చుకోవాలని అన్నారు.

## ప్రజావాణిలో సమస్యల వెల్లువ

- మాజీమంత్రి, ఎమ్మెల్యలే భూకబ్జాలపై ఫిర్యాదులు
- మల్లారెడ్డి, ఎమ్మెల్యేలపై చర్యలకు డిమాండ్

**హైదరాబాద్, జనవరి 5 (శ్రీచక్ర) :**

ప్రజావాణిలో ఎమమెల్యేలు, నాటి మంత్రుల భూ కబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో దానం నాగేందర్, మాజీమంత్రి మల్లారెడ్డిలు కబ్జాలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. జ్యోతిరావు పూలే ప్రజాభవన్ ముందు మాజీ మంత్రి మల్లారెడ్డి బాధితులు ఆందోళన చేశారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లిలో సర్వేనెంబర్ 648/650లోని తమ భూములను మల్లారెడ్డి కబ్జా చేశారంటూ ఆరోపించారు. ప్రజావాణిలో తమ సమస్య విన్నవించేందుకు 600 మందికి పైగా బాధితులు వచ్చారు. శ్రీ మల్లికార్జున నగర్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీలోని తమ భూములను మల్లారెడ్డి అప్పటి తన అధికారాన్ని ఉపయోగించి కబ్జా చేసారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని కోరారు. మల్లారెడ్డి నుంచి తమ భూములను కాపాడాలంటూ నినాదాలు చేశారు. మరో వైపు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నుంచి తమ ప్లాట్లను కాపాడాలంటూ కాప్రా కృష్ణా నగర్ ప్లాట్ ఓనర్స్ నిరసన చేపట్టారు. కాప్రా సర్వేనెంబర్ 647/1, 648/ 654లో భూమిని మంచిర్యాల ఎమ్మెల్యే కబ్జా చేశారంటూ ధర్నాకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. కాగా, ప్రజావాణికి భారీ స్పందన వస్తుంది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజావాణికి భారీగా జనం తరలివచ్చారు. ఇదే క్రమంలో మెదక్ జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. ప్రజా పాలన సమావేశం రసాభసగా మారింది. నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ముందు రైతలు ఆందోళనకు దిగారు. తమ భూములు కబ్జాకు గురైనా అధికారులు పట్టించు కోవడం లేదన్నై÷ర్ అయ్యారు. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యాక్రమంలో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడు తుండగా రైతులు ఆందోళన చేశారు. తమ భూములు కబ్జాకు గురయ్యాయని రైతులు ఎమ్మెల్యేను నిలదీశారు. కబ్జాదారులకు తాసిల్దార్ మద్దతిస్తున్నాడంటూ ఆరోపించారు. 10 సంవత్సరాల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## బీసీ వర్గంలోని సంచార జాతుల వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**వెంకటగిరి, జనవరి 5 (శ్రీచక్ర) :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా వెంకటగిరి కి విచ్చేసిన తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల .గురుమూర్తి కి బీ.సీ. వర్గంలోని సంచారజాతులు యొక్క సమస్యలను డిమాండ్స్ ను వారికి వివరించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మా యొక్క డిమాండ్స్ ను తమరి ద్వారా తెలియజేయవలసిందిగా వినతి పత్రమును అందజేసిన అఖిలభారత సంచార జాతులు అభివృద్ధి మండలి రాష్ట్ర కార్యదర్శి తుపాకుల. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన కొలితోటకు తరలిన భక్తులు



**వెంకటగిరి, జనవరి 5 (శ్రీచక్ర) :**

వెంకటగిరి పట్టణం లోని కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో ఈరోజు శుక్రవారం చెంచమ్మ తల్లి మాలధారణ భక్తులు ఇరుముళ్ళు కట్టుకొని బయలుదేరారు. దక్కిలి మండలం వెలిగొండలోని కొలితోటలో వెలిసి ఉన్న చెంచమ్మ తల్లి ఆలయం వద్దకు భక్తులు వందలాదిమంది తరలి వెళ్లారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఇరుముళ్ళు కట్టుకున్న భక్తులు దాదాపు 14 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి అమ్మవారి చెంత మొక్కలు తీర్చుకొని మాలను తీశారు. ఈ క్రమంలో అమ్మవారికి చేసిన ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. రాత్రి ఆలయంలో పొందు సేవ పూలంగి సేవ చేపట్టారు. ఏటా జరిగే ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు..

## నగ్న ఫోటోల పేరుతో బెదిరింపు

**హైదరాబాద్, జనవరి 5 (శ్రీచక్ర) :**

అమ్మాయిల న్యూడ్ ఫోటోలు సోషల్ మీడియాలో పెడతానని బ్లాక్ మెయిల్ చేస్తున్న ఓ యువకుడిని సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేడ్చల్ కు చెందిన బీటెక్ విద్యార్థి జిష్ణు కీర్తన్ రెడ్డి ఇన్‌స్టాలో అమ్మాయిల పేరుతో ఫేక్ అకౌంట్లతో ప్రొఫైల్ క్రియేట్ చేసి అమ్మాయిలతో చాటింగ్ చేస్తుండేవాడు. అమ్మాయిలతో పరిచయాలు పెంచుకుని తన న్యూడ్ ఫోటోలు అమ్మాయిలకు పెట్టి..వారి ఫోటోలు పంపించమని చెప్పేవాడు. ఇలా అమ్మాయిల ఫోటోలు సేకరించేవాడు. ప్రతి రోజు న్యూడ్ ఫోటోలు పంపాలని బెదిరించేవాడు. లేకపోతే వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరించేవాడు. ఇలా ఓ స్కూల్ విద్యార్థిని సైతం న్యూడ్ ఫోటోలు పంపాలని బ్లాక్ మెయిల్ చేశాడు. వేధింపులు తట్టుకోలేక ఆ బాలిక తన తల్లిదండ్రులకు విషయం చెప్పింది.

## కుక్కల బెడద ఎక్కువ కావడంతో చిన్నారికి ఇటీవల గాయాలు



**వెంకటగిరి, జనవరి 5 (శ్రీచక్ర) :**

వెంకటగిరి మున్సిపాలిటీ 14వ వార్డ్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద సుదర్శన్ నగర్‌లో ఏడు సంవత్సరాలు బాలిక పేరు హన్సికపై శునకాలు దాడి చేయడంతో బాలికకు తీవ్ర గాయాలు అవడంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన బాలిక తల్లిదండ్రులు సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని కుక్కలు ఎక్కువ ఉండటంతో ఎన్ని మాటలు మున్సిపాలిటీ అధికారులకు చెప్పుకున్న ఉపయోగం లేకపోవడంతో ఈ బాలికపై కుక్కలు దాడి చేయడం జరిగిందని మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం కారణంగా స్థానికులు పోతున్నారు.

## ఎమ్మెల్యే దానం భూకబ్జాలపై ఫైర్

**హైదరాబాద్, జనవరి 5 (శ్రీచక్ర) :**

బేగంపేటలోని ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో పేదల ఇళ్లు అన్యాయంగా కూల్చి కబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరులపై కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో భూకబ్జాదారులు పేదల ఇళ్లు కూల్చిన ప్రాంతాన్ని రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఈ.టి నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, సనత్‌నగర్ నియోజకవర్గం కార్యదర్శి ఎండి సలీం ఖాన్‌లతో కలిసి సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. కూల్చివేసిన ఇళ్లు తిరిగి నిర్మించుకోవడానికి ప్రభుత్వం సహాయం అందించాలన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని బస్తీ వాసులకు హామి ఇచ్చారు. దానం నాగేందర్ అనుచరులు తిరిగి పేదల జోలికొస్తే తాట తీస్తామని ఈ సందర్భంగా నారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇంతియాజ్ ఖాన్, సైఫ్‌ఖాన్, జావీద్, వెంకటేష్, దశరథ్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు. బేగంపేట ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ పేదల ఇళ్లను నాయకులు బెదిరించి ఖాళీ చేయిస్తున్నారని జనవరి 2న బస్తీ వాసులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ విషయం మీడియాలో రావడంతో అసలు విషయం తెలుసుకునేందుకు ఈనెల 3వ తేదిన మానవ హక్కుల వేదిక హైదరాబాద్ యూనిట్ బృందం ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లోని ఇళ్లు కూల్చిన ప్రాంతాన్ని మానవ హక్కుల వేదిక హైదరాబాద్ యూనిట్ ఉపాధ్యక్షులు బిలాల్, ప్రధాన కార్యదర్శి సంజీవ్‌తో కూడిన బృందం నిజ నిర్ధారణ జరిపింది. జిల్లా కలెక్టర్ విచారణ జరిపి ఆ బస్తీ వాసులకు చట్టరీత్యా నివాస హక్కులు కల్పించాలని కమిటీ డిమాండ్ చేసింది. బస్తీ వాసులకు రౌడీల నుంచి పోలీస్ కమిషనర్ పూర్తి రక్షణ కల్పించాలని, ఎమ్మెల్యే దానం నాగేందర్ పాత్రపై ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని నిజనిర్ధారణ కమిటీ డిమాండ్ చేసింది.

# డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె కొనసాగుతుంది

- ఆమరణ నిరాహార దీక్ష కూడా వెనుకడం
- యూనియన్ నాయకురాలు షేక్ రజియా

**ఉదయగిరి/వరికుంటపాడు, జనవరి 6 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడిలు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. శుక్రవారం నాడు 25 వ రోజు సందర్భంగా షేక్ రజియా మాట్లాడుతూ అంగన్వాడీల కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే డిమాండ్ చేశారు. అలాగే తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. అంతేకాకుండా తమ డిమాండ్ల పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. ప్రభుత్వం అంగన్వాడీల పట్ల చిన్న చూపు చూస్తుందని ఆమె అన్నారు.అంగన్వాడీ కుటుంబాలు చాలీచాలని జీతాలతో, పెరుగుతున్న నిత్యవసరల ధరలతో పోటీ పడలేక అప్పుల పాలవుతున్నారని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు జీవో రూపకంగా అంగీకారం



తెలిపిన యధావిధిగా అంగన్వాడీ స్కూల్లో తెరిచి విధులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం

- తెలుగుదేశం పార్టీ నాయకులు,కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్



**ఉదయగిరి/వింజమూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**

వింజమూరు మండలంలోని బొమ్మరాజుచెరువు గ్రామంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్దకు స్థానిక మండల పరిధిలోని ఊటుకూరు పంచాయితీ, జువ్వగుంట పాలెం గ్రామానికి చెందిన నల్లబోతుల రమణయ్య కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. దాంతో వారు వారి కుటుంబ సభ్యులు ట్రస్ట్ కార్యాలయం వద్దకు వచ్చి కాకర్ల ట్రస్ట్ అధినేత , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ ను సహాయం కోరగా వెంటనే ఆయన స్పందించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదవానికి కష్టం వచ్చినప్పుడు ఎవరికి చెప్పుకోవాలా అని ఇప్పటి వరకు ఎదురు చూసే వారని కానీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి నియోజకవర్గంలో కష్టం వచ్చినప్పుడు చెప్పుకోవడానికి మనసున్న నాయకుడు ఆపద్బాంధవుడు కాకర్ల సురేష్ ఉన్నారని అన్నారు.

## క్రీడల్లో అత్యుత్తమంగా రాణించాలి



- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- ఆడుదాం ఆంధ్రా క్రికెట్ కిట్లు అందచేసిన ఎమ్మెల్యే
- క్రీడల్లో అత్యుత్తమంగా రాణించాలి : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- ఆడుదాం ఆంధ్రా క్రికెట్ కిట్లు అందచేసిన ఎమ్మెల్యే

**ఆత్మకూరు. జనవరి 6 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న క్రీడల్లో అత్యుత్తమంగా రాణించి రాష్ట్రస్థాయి క్రీడల్లో భాగం కావాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన వైఎస్సార్ పించనుకానుక పెంపు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడాంశాల్లో మండలస్థాయికి చేరుకున్న పలు జట్లకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలకే పరిమితమైన క్రీడాపోటిలను ముఖ్యమంత్రి జగనన్న గ్రామీణస్థాయిలో ప్రోత్సహించే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటిలను ఏర్పాటు చేశారని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని, వారికి ప్రోత్సహక నగదు బహుమతులు సైతం అందిస్తారని అన్నారు.

**భూ హక్కు పత్రాలు పంపిణీ..**

జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద రీసర్వే పూర్తి చేసుకున్న ఆత్మకూరు మండలం నువ్వురుపాడు గ్రామంలోని పలువురు లబ్దిదారులకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి భూహక్కు పత్రాలను శుక్రవారం అందచేశారు. 100 ఏళ్ల అనంతరం జరుగుతున్న రీసర్వే ప్రక్రియ ద్వారా రెవెన్యూ సమస్యలు తగ్గుముఖం పడుతాయనే ఉన్నత లక్ష్యంతో జగనన్న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**దుప్పట్లు పంపిణీ..**

ఆత్మకూరులో జరిగిన వైఎస్సార్ పించన్లు పెంపు ఉత్సవంలో వైఎస్సార్సీపీ నాయకులు తమ స్వంత నిధులతో అందచేసిన దుప్పట్లను ఎమ్మెల్యే మేకపాటి పలువురు వృద్దులకు అందచేశారు. నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ముందస్తుగా ఇలా దుప్పట్లను అందచేయడం జరిగిందని అన్నారు.

**ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఆ యూనియన్ నాయకుల సమక్షంలో ఈ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న క్రీడల్లో అత్యుత్తమంగా రాణించి రాష్ట్రస్థాయి క్రీడల్లో భాగం కావాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన వైఎస్సార్ పించనుకానుక పెంపు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడాంశాల్లో మండలస్థాయికి చేరుకున్న పలు జట్లకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలకే పరిమితమైన క్రీడా పోటిలను ముఖ్యమంత్రి జగనన్న గ్రామీణ స్థాయిలో ప్రోత్సహించే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటిలను ఏర్పాటు చేశారని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని, వారికి ప్రోత్సహక నగదు బహుమతులు సైతం అందిస్తారని అన్నారు.



## ఆలస్యంగా వ్యవసాయం సాగు వేస్తున్న రైతులు



**సంగం, జనవరి 6 (శ్రీచక్ర) :**

డెల్టా ప్రాంతమైనటువంటి సంఘం మండలం ఆలస్యంగా నాటును వేపిస్తున్నట్లు సమాచారం తెలుస్తుంది. సోమేశిల జలాశయం నుండి సాగునీరు విడుదల చేసిన అనంతరం సాగునీరు విడుదల ఇరిగేషన్ అధికారులు చేస్తారు. ఆ నీటి విడుదలను ఆనందంగా ఆ ప్రాంతపు రైతులు వ్యవసాయం సాగు చేసేందుకు అందరూ ముందుకు వస్తారు. ఈ సంవత్సరం ఐఏబి సమావేశంలో డెల్టా ప్రాంతానికి అవకాశం సాగునీరు విడుదల చేస్తామని అధికారులు నిర్ణయించారు. దీంతో డెల్టా ప్రాంతంలోని రైతాంగం అంతా వ్యవసాయం సాగు ముందుగానే చేసుకోవటం జరిగింది. నాన్ డెల్టా ప్రాంతంలోని ఆయికట్టు రైతులంతా ఆలస్యంగా నాలుగు ముళ్ళు. పోసి నాట్లు వేయడం జరుగుతుంది ఇందులో భాగంగానే సంగం మండలంలోని మాన్ డెల్టా ప్రాంతాలలో వ్యవసాయం సాగు ఆలస్యంగా ప్రారంభమైందని తెలుస్తుంది. రైతాంగం వేలాది రూపాయలు ఖర్చు చేసి వ్యవసాయం సాగు చేసేందుకు సిద్ధపడతారు ఆదాయం వచ్చిన రాకపోయినా వ్యవసాయం సాగు మాత్రం చేయకుండా ఉండరు. సంగం ఆనకట్ట వద్ద నుండి. కనిగిరి ప్రధాన కాలువ ద్వారా బుచ్చిరెడ్డిపాలెం రిజర్వాయర్కు నీళ్లు తరలించడం జరుగుతుంది. నెల్లూరు కాలవకు సంఘము నుండి ఏడు నియోజకవర్గాలకు సంబంధించి సాగునీరు విడుదల అవుతాయి. సంగం ఆనకట్ట ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు విడుదల చేయటం ఆనవాయితీగా జరుగుతుంది. నాన్ డెల్టా ప్రాంతం పై సంఘానికి సంబంధించి కావాలి కాలవ. కనుపూరు కాలవ. సాగునీరు సంబంధించి అనేక సమస్యలు ఏర్పడుతూ విడుదల ఆలస్యంగా చేయడం జరుగుతుంది. ఈ సీజన్ లో కూడా అదే పరిస్థితి నెలకొన్నదని రైతులు తెలుపుతున్నారు.

## సాహెూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సంక్రాంతి కానుక

**మర్రిపాడు, జనవరి 6 (శ్రీచక్ర) :**




మర్రిపాడు మండలంలోని తల్లి లేదా తండ్రి లేదా తల్లిదండ్రులు ఇద్దరూ లేని విద్యార్థులకు సాహెూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుక పంపిణీ కార్యక్రమాన్ని మర్రిపాడు ఉన్నత పాఠశాల నందు లాంచనంగా ప్రారంభించారు.ఈ సంక్రాంతి కానుక ద్వారా ఒక్కొక్కరికి పదిహేను వందల విలువచేసే నిత్యావసర సరుకులను మండలంలోని రెండు వందల మంది పైగా విద్యార్థులకు అందించనున్నారు.ఈ సందర్భంగా సాహెూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడచల నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లి లేదా తండ్రి లేదా తల్లిదండ్రులు ఇద్దరూ లేని విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం సాహెూ ఫౌండేషన్ ను ఏర్పాటు చేశామని,ఈ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నిరంతరం అందుబాటులో వుంటూ,వారు జీవితంలో స్థిరపడే వరకు సహాయ సహకారాలు అందిస్తామనీ,వారు సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో వారికి సంక్రాంతి కానుకను అందజేస్తున్నామని అన్నారు.అనంతరం మర్రిపాడు,చిలకపాడు, పొంగూరు ఉన్నత పాఠశాలలు,కస్తూర్బా గాంధీ విద్యాలయం మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు.మండలంలోని మిగిలిన పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులకు రేపు పంపిణీ చేయనున్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ధనలక్ష్మి,మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శాంతి,మర్రిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరాజు,విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జాన్నా సత్యనారాయణ,మాజీ మండలాధ్యక్షుడు కటారి రమణయ్య,కదిరినాయుడు పల్లి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి,సాహెూ ఫౌండేషన్ సభ్యులు సునీత,కర్యావుల రమణయ్య,కలిశెట్టి రాజేంద్రకుమార్,గంగాధర్,దువ్వూరు రవికుమార్,సుధాకర్,చెవుల శ్రీనివాసులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కావలి కాలువకు సాగు నీరు విడుదల

**జలదంకి, జనవరి 6 (శ్రీచక్ర) :**

నేడు సోమశిల జలాలను కావలి కాలు ద్వారా చిన్నకాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కి సాగునీరు విడుదల చేస్తున్నామని సోమశిల ఏఇ రామారావు, జలదంక మండల వ్యవసాయ శాఖ అధికారి శైలజలు తెలిపారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో వారు మాట్లాడుతూ సోమశిల జలాలు చిన్నకాక బ్యాలెన్స్ సింగ్ రిజర్వాయర్ వరకు వస్తాయని తెలిపారు. రైతులకు మార్చి 31 వరకు సాగునీరు అందిస్తామని తెలిపారు. ఇప్పుడు వరి నాటుదలచిన రైతులు పెసర, నవ్వు మొదలగు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని కోరారు.

## అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారులకు బాలామృతం అందజేత

- తహసీల్దార్ చొప్ప రవీంద్రబాబు



**ఉదయగిరి/వింజమూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**

వింజమూరు మండలంలోని ప్రధాన పట్టణ పంచాయితీ పరిధిలో నాలుగవ సచివాలయాన్ని శుక్రవారం నాడు తాసిల్దార్ చొప్ప రవీంద్ర బాబు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు సందర్శించి సచివాలయం పరిధిలో వారు అందించే సేవలను గురించి ఆరా తీశారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అందిస్తున్న సేవలు అన్నింటిని సకాలంలో సక్రమంగా అందజేయాలని సూచించారు. అనంతరం సచివాలయం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో సందర్శించి బాలింతలకు గర్భవతులకు అందించాల్సిన టేక్ హెూం రేషన్ బాలామృతం పంపిణీ చేసి ఆపై సచివాలయ మహిళా పోలీసులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి కోకా వారి పాలెం గ్రామంలో ఓట్ల వెరిఫికేషన్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట ఆరోగ్యవరం జగనన్న ఆరోగ్య సురక్ష

**ఉదయగిరి/వింజమూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**



వింజమూరు మండలం లోని ఊటుకూరు గ్రామంలో శుక్రవారం నాడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్వామా పిడి వెంకట్రావు హాజరయ్యారు. ఆయనతో పాటు మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, ఎంపీడీవో ఎం రాజేష్ బాబు, మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసన్ రెడ్డి, స్థానిక గ్రామ సర్పంచ్ రొడ్డ వెంగమ్మ నేతృత్వంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల పాలిట ఆరోగ్యవరంగానూ రూపుదిద్దు ఉందని అన్నారు. అదేవిధంగా సచివాలయ ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే చేయించడం టోకెన్లు ఇవ్వడం తద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రజలకు సురక్షితమైన ఆరోగ్యాన్ని అందించేందుకు అవకాశం కలిగిందన్నారు. ఈ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగపరుచుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రావిపాడు సర్పంచ్ కొండపల్లి లక్ష్మమ్మ, గవ్వల మల్లికార్జున, రోడ్డ కొండయ్య, పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీరామ్, మండల వైసీపీ కన్వీనర్ జె సి ఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్ రెడ్డి, మహిళా కన్వీనర్ ధనాల సాయిరత్నం, వైద్య అధికారులు డాక్టర్ మురళీధర్, హుస్నా, నవాజ్ పవన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ షకీలా, మహిళా పోలీస్ మరియు రావిపాడు ఊటుకూరు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ అభినందన

● మూడమాల రమేష్ రెడ్డి



**ఉదయగిరి, జనవరి 6 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గ బిజెపి నాయకులు మూడమాల రమేష్ రెడ్డి శుక్రవారం నాడు బిజెపి జాతీయ కార్యదర్శి వై సత్య కుమార్‌ను విజయవాడలోని బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పూల కుండీని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ పరిస్థితులను వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బీజేపీ పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో బీజేపీ జండా ఎగరవేసేందుకు పలు విషయాలని చర్చించుకున్నట్లు రమేష్ రెడ్డి తెలిపారు.

## కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ పెండ్లి కానుక అందజేత



**ఉదయగిరి/కలిగిరి, జనవరి 6 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం లోని కలిగిరి మండలం లో రాజుపాలెం గ్రామంలో ఎస్సీ కాలనీ నందు ఎలికా రాజయ్య - లక్ష్మమ్మ కుమార్తె ఎలికా పద్మ వివాహం సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ తరపున పది వేల రూపాయలను (%=o%.10,000/-) పెండ్లి కానుకగా అందజేసి, వధూవరులైనటువంటి విజయభాస్కర్ -పద్మ నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టి నాయకులు డబ్బుగుంట బుజ్జయ్య, పందిళ్ళ అశోక్, తోటిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు అండగా రైతు భరోసా కేంద్రాలు : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



**చేజర్ల. జనవరి 6 (శ్రీచక్ర) :**

విత్తనం నుంచి విక్రయాల దాకా రైతున్నకు అండగా రైతు భరోసా కేంద్రాలు నిలుస్తున్నాయని, రైతులందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంథల కేంద్రమైన చేజర్లలో రూ.21.80లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే మరెక్కడా లేని రీతిలో సాగు ఉత్పాదకాలను రైతుల ముగింటకు తీసుకెళ్లాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంకల్పంతో రాష్ట్రంలోని సచివాలయాలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఎంతగానో సేవలందిస్తున్నాయని అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను గుర్తించి పలు రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాల్లోనూ అమలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, మన రాష్ట్రంలోని ఆర్ బికెలను పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు సందర్శించి ప్రశంసించిన విషయాన్ని ప్రజలందరూ గుర్తించాలన్నారు. గతంలో రైతులు ఎరువులు, విత్తనాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉండేవని, తన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా జగన్నన రైతు కష్టాలను గమనించి ఇలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేసి రైతులందరికి మేలు చేకూరుస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి..**

మండల కేంద్రమైన చేజర్లలో జలజీవన్ పథకం ద్వారా రూ.88.60 లక్షల వ్యయంతో ప్రతి ఇంటికి తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన నిర్మాణ పథకాన్ని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకాన్ని త్వరిగతిన పూర్తి చేసి ప్రజలందరికి వారి ఇంటి వద్దనే స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని కోరారు.

# భవిష్యత్ కాంగ్రెస్ దే

**షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం**

**అరణ్యవాసం ముగిసింది..మాదే అధికార పీఠం**

**చింతూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవిష్యత్ కాంగ్రెస్ పార్టీదే అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డెలికేట్ ఎండి హబీబ్ ధీమా వ్యక్తం చేశారు.దివంగత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం ఓ శుభపరిణామం అని హబీబ్ అన్నారు.షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా హబీబ్ ఆధ్వర్యంలో చింతూరులో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు శుక్రవారం బైక్ ర్యాలీ చేపట్టారు.మండల కేంద్రం చింతూరులోని వాడవాడల బైక్ ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎండి. హబీబ్ శ్రీచక్ర తో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో అరణ్యవాసం ముగించుకొని అధికారి పీఠం పై కూర్చుంది.అలాగే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అరణ్యవాసం ముగిసింది అని ఇక అధికారపీఠం ఎక్కడమే తరువాయని ఎండి.హబీబ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు గిడుగు.రుద్రరాజు సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మరింత చేరువ కానుంది అని అన్నారు.షర్మిల కాంగ్రెస్ లో చేరడంతో వైయస్ రాజశేఖర్ రెడ్డి ని అభిమానించే నేతలు,కార్యకర్తలు మళ్లీ వారి స్వగృహమైన కాంగ్రెస్ పార్టీలో చేరడం తథ్యమని అన్నారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ కే సాధ్యమని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో చూసిన అభివృద్ధి,సంక్షేమము జరిగిందంటే అది ఓ కాంగ్రెస్ పార్టీ వలనేనని అన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా ఏంటో నిరూపించుకుంటుందని తెలిపారు.విలీన మండలాలు అయిన చింతూరు,కూనవరం, వీఆర్ పురం,ఎటపాక లలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు మరింతగా చేరువై ప్రజాభిమానం చూరగొని గ్రామాల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని అన్నారు.





## నిలువెల్లా నిర్లక్ష్యం..

● నర్సింగ పేట ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి

● ప్రధానోపాధ్యాయురాలు, వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

● విద్యార్థి మృతదేహంతో రాస్తారోకో





**చింతూరు, జనవరి 5 (శ్రీచక్ర) :**

కూనవరం మండలం నర్సింగపేట ఆశ్రమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న మడకం సంధ్య(11) ఆనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విద్యార్థిని మృతికి ఆశ్రమ పాఠశాల వార్డెన్,హెచ్.ఎం ల నిర్లక్ష్యం అని మృతురాలి తల్లి సావిత్రి ఆరోపించింది.తన కూతురి ఆరోగ్యం బాగా లేదని,తనతో పంపమని అడిగినా ఉపాధ్యాయులు పంపలేదని,పరిస్థితి చేజారి పోయిన తర్వాత సంధ్య ను ఇంటికి పంపారని మృతురాలు తల్లి సావిత్రి ఆరోపించింది. మృతురాలి తల్లి,బంధువులు మృత దేహంతో రోడ్డు పై బైఠాయించి తమకు న్యాయం చేయాలంటూ మూడు గంటల పాటు రాస్తారోకో చేశారు. బాధితులకు సంఘీభావంగా వివిధ పార్టీల నాయకులు, ఆదివాసీ,గిరిజన సంఘాలు నాయకులు మద్దతుగా నిలిచారు.సంధ్య మరణానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వార్డెన్ ల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని అన్నారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. బాలిక కుటుంబానికి రూ 10లక్షలు ఎక్స్ గ్రేషియా ఇచ్చి,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు.అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వక పోవడంతో బాధితులు రోడ్డు మీద బైఠాయించారు.చింతూరు ఐటీడీఏ పిఓ కావూరి చైతన్య ఫోన్లో సంధ్య మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కటుంబసభ్యులకు హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు.ఈ విషయం పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరత్నం,హాస్టల్ వార్డెన్ ఉమామహేశ్వరి లను వివరణ కోరగా సంధ్యకు మంగళవారం సాయంత్రం కడుపునొప్పి వచ్చిందని ఆయా ను ఇచ్చి కూనవరం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లి వైద్యం అందించామని అన్నారు.కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడానికి ప్రయత్నం చేయగా వారి ఫోను అందుబాటులోకి రాలేదని,ఆ గ్రామానికి చెందిన వేరే వారితో కుటుంబసభ్యులకు సమాచారం అందించామని చెప్పారు.సంధ్య వైద్యశాలలో చికిత్స తీసుకొని రాత్రి ఏడు గంటలకు ఆటోలో హాస్టల్ కి వచ్చిందని అప్పుడే సంధ్య వాళ్ళ అమ్మ సావిత్రి రావడంతో సంధ్యను వాళ్ళ అమ్మకి అప్పగించామని వెల్లడించారు.

## భారత క్రికెట్‌ను విశ్వవిజేతగా నిలిపిన యోధుడు

**న్యూఢిల్లీ :** కపిల్ దేవ్ రాంలాల్ నిఖంజ్ భారతదేశపు ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు. 1959, జనవరి 6న ఛండీగఢ్లో జన్మించిన కపిల్ దేవ్ భారత క్రికెట్ జట్టుకు ఎనలేని సేవలందించి దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యున్నత ఆల్‌రౌండర్‌లలో ఒకడిగా పేరుసంపాదించాడు. 2002లో పత్రికచే 20 వ శతాబ్దపు మేటి భారతీయ క్రికెటర్‌గా గుర్తింపు పొందినాడు. 1983లో సారథ్యం వహించిన ఏకైక ప్రపంచకప్ పోటీలో భారత్‌ను విశ్వవిజేతగా తీర్చిదిద్దాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి నిష్క్రమించే నాటికి అత్యధిక టెస్ట్ వికెట్లు సాధించిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. 1999 అక్టోబర్ నుంచి 2000 ఆగష్టు వరకు 10 మాసాల పాటు భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. సాధించిన రికార్డులు 1994, జనవరి 30న శ్రీలంకపై బెంగుళూరులో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో న్యూజీలాండ్కు చెందిన రిచర్డ్ హాడ్లీ రికార్డును అధికమించి టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా అవతరించాడు. తరువాత ఇతని రికార్డు కూడా ఛేదించబడింది. టెస్ట్ క్రికెట్‌లో 4000 పరుగులు మరియు 400 వికెట్లు డబుల్ ఫీట్ సాధించిన తొలి ఆల్‌రౌండర్‌గా రికార్డు సృష్టించాడు.1988లో జోయెల్ గార్నల్ రికార్డును అధికమించి వన్డేలలో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా అవతరించాడు. తరువాత 1994లో పాకిస్తాన్కు చెందిన వసీం అక్రం ఈ రికార్డును ఛేదించాడు.వన్డేలలో సెంచరీ సాధించిన మొట్టమొదటి భారతీయుడు.లార్డ్స్ మైదానంలో వరుసగా 4 సిక్సర్లు కొట్టి ఈ ఘనత పొందిన తొలి బ్యాట్స్‌మెన్‌గా అవతరించాడు.

## షర్మిల రాకతో వేడెక్కనున్న ఎపి

**మారనున్న రాజకీయ సమీకరణాలు**

**కాంగ్రెస్‌కు కలిసి వస్తుందనన్న ప్రచారం**

**విజయవాడ :** ఎపి రాజకీయాలు వేడెక్కాయి. అనూహ్య మలుపులు తిరగబోతున్నాయి. షర్మిల రాకతో ఇక తమకు అంతా సానుకూలమే అన్న ధోరణిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. అన్నత జగన్ వదిలిన బాణాం ఇప్పుడు బూమరాంగ్ అవుతోంది. ఈ బాణం అన్నను దెబ్బతీయడానికా లేక..టిడిపి, జనసేన, బిజెపిలను దెబ్బతీయడానికా అన్నది ప్రజల చేతుల్లో ఉంది. షర్మిలను ఎపి కాంగ్రెస్ రాజకీయాల్లో దింపేది లేనిదీ ఇంకా స్పష్టం చేయలేదు. అయితే తెలంగాణలో ఆమెతో పనిలేదు. తనవల్లనే తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిందని షర్మిల చెప్పుకోవడం కూడా అతిశయం తప్ప మరోటి కాదు. ఢిల్లీలో ఓ వైపు షర్మిల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సమయంలోనే..ఎపి సిఎం జగన్ తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శ పేరుతో కలిసి చర్చించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సంక్షేమమే ఎజెండాగా ప్రజల్లోకి వెళ్లిన వైఎస్ జగన్ తను ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రతీ వాగ్దానాన్ని నెరవేర్చానని పదే పదే చెబుతూనే వస్తున్నారు. ఆ నమ్మకంతోనే వైనాట్ 175 అంటూ ..ఎన్నికలకు వెళ్లడానికి సిద్దంగా ఉన్నారు. సిట్టింగ్‌లను

మార్చేయటం, వారసులకు టికెట్లు ఇవ్వటం వంటివన్నీ చేస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో షర్మిల కాంగ్రెస్‌లో చేరి రాజకీయాల్లోనే సంచలనంగా మారనుంది. ఇది రెండోసారి అధికారంలోకి రావాలనుకుంటున్న జగన్ ఆశయానికి దెబ్బగానే పరిగణించాలి. జగనన్న వదిలిన బాణంగా ఆ పార్టీ అధికారంలోకి రావటానికి సాయపడిన సొంత రక్తమే ఇప్పుడు బాకులా మారి విజయానికి అడ్డుపడనుందా.. అన్న చర్చ ఇప్పుడు ఎపి రాజకీయాల్లో సాగుతోంది. నిన్నమొన్నటి దాకా తెలంగాణ బిడ్డను అని బలంగా చెప్పిన వైఎస్ షర్మిల ఇప్పుడు శరవేగంగా ఏపీ పాలిటిక్స్ వైపు కదులుతున్నారు. అది కూడా అధికారంలో ఉన్న తన అన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా ఢీకొనబోతున్నారు. రాజకీయాల్లో బంధుత్వాలకు తావులేదని మంత్రి పెద్దిరెడ్డి ప్రకటించారు. ఏ పార్టీతో అవమానాల పాలుపడ్డానని.. తమపై కక్షసాధించారని వైఎస్సార్ సెంటిమెంట్‌తో కాంగ్రెస్ నుంచి జగన్ బయటకు వచ్చారో ఇప్పుడు అదే పార్టీలోకి షర్మిల వెళ్తున్నార. ఢిల్లీ వెళ్లి రాహుల్, సోనియా గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతుండటం కచ్చితంగా జగన్‌కు మింగుడుపడని వ్యవహారమే. జగన్ జైలులో ఉన్నప్పుడు 2014కి ముందు వైసీపీ బాధ్యతలను భుజాన మోస్తూ సుదీర్ఘ పాదయాత్ర చేశారు షర్మిల. 2014 ఎన్నికల్లో టీడీపీని ఓడించాలని విస్తృతంగా ప్రజల్లో తిరుగుతూ పోరాడారు. కానీ టీడీపీ అధికారం కైవసం చేసుకోవటం, ఈలోగా జగన్‌కు బెయిల్ రావటంతో షర్మిల మెల్లగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరమయ్యారు. తిరిగి 2019 ఎన్నికల టైమ్‌లో యాక్టివేట్ అయ్యారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా బైబై బాబు అనే నినాదంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లారు. వైసీపీ 151సీట్లతో అఖండమైన విజయాన్ని సాధించింది. తన కష్టాన్ని అన్నగుర్తించి పార్టీలో కీలకపదవి అప్పగిస్తారని షర్మిల.. భావించగా అది జరగలేదు. ఈ లోగా జరిగిన వేర్వేరు పరిణామాలతో షర్మిల ఏపీ నుంచి బయటకు వచ్చి తెలంగాణలో వైఎస్సాఆర్ పేరు మీద వైఎస్సార్ తెలంగాణపార్టీని స్థాపించారు. తెలంగాణలో కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజావ్యతిరేకతను ఏకం చేస్తూ అనేక ఆందోళనలు,

దీక్షలు చేశారు. తీరా ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయలేక అలా అని పొత్తూ పొట్టుకోలేక బయట నుంచి సపోర్ట్ చేశారు. ఎన్నికల పోటీ నుంచి తప్పుకొని సంచలన నిర్ణయం తీసుకున్నారు. అప్పుడే షర్మిల కాంగ్రెస్ చేరతారనే ప్రచారం జరిగినా అది కాస్త ఆలస్యమై ఆఖరకు ఏపీ వైపు తిరిగింది. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్‌లో తన అనుచరులతో కలిసి చేరారు. షర్మిలకు ఏపీసీసీ చీఫ్ పదవి ఇస్తారని..ఎన్నికలకు వైఎస్సాఆర్ సెంటిమెంట్ తో షర్మిల కాంగ్రెస్ ను ఏపీలో లీడ్ చేస్తారని ఊహాగానాలు నడుస్తున్నాయి. వైఎస్ సెంటిమెంట్, క్రిస్టియన్ ఓట్ బ్యాంకు షర్మిల ప్రభావితం చేస్తారని అది ఆ వైసీపీకి ఎదురుదెబ్బ కాగలదని అనుకుంటున్నదే. మరికొంత మంది మాత్రం సెంట్రల్ లెవల్లో షర్మిల సేవలను వినియోగించుకోవాలని భావిస్తోందని అంటున్నారు. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణమే ఇప్పుడు అన్న రాజకీయానికి అడ్డుపడుతుందా అనే చర్చ సాగుతోంది. ఈ ఎత్తుగడలు ఫలించి కాంగ్రెస్ ఎపిలో లబ్దిపొందుతుందా అన్నది చూడాలి.




# లవ్,మౌళిగా వస్తున్న నవదీప్

టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత 'లవ్, మౌళి' గా సరికొత్తగా ప్రేక్షకులను పలకరించ బోతున్నారు. విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తో పాటు 'ద యాంథమ్ ఆఫ్ లవ్ మౌళి' సాంగ్ మంచి స్పందనను రాబట్టుకుని సినిమాపై భారీగా అంచనాలను పెంచేశాయి. తాజాగా ఈ చిత్ర ఆడియో జూక్ బాక్స్‌ని మాస్ మహారాజా రవితేజ ట్విట్టర్ ద్వారా విడుదల చేసి చిత్రయూనిట్‌కు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ ఈవెంట్‌లో ఈ చిత్ర పాటలను వినూత్నంగా విడుదల చేశారు. ఈ సినిమాలోని పాటలను ఎవరైతే పాడారో.. వారితోనే ఆ పాటను ఈ ఈవెంట్‌లో పాడించి.. అదే పాటను వారిచేతే విడుదల చేయించారు. అనంతరం పాటలన్నీ కలిపి ఉన్న జూక్‌బాక్స్‌ని స్టార్ హీరో రవితేజ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. రవితేజ నటించిన 'ఈగల్' చిత్రంలో నవదీప్ ఓ కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. 'ఈగల్' ట్రైలర్ చూస్తుంటే.. నవదీప్ పాత్రకు ఈ చిత్రంలో చాలా ప్రాముఖ్యత ఉందనేది అర్థమవుతోంది. 'లవ్ ,మౌళి' సినిమాలోని పాటలను ఇలా వినూత్నంగా విడుదల చేయడం.. అలాగే మాస్ రాజా రవితేజ జూక్ బాక్స్ విడుదల చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని హీరో నవదీప్ అన్నారు. సరికొత్త చిత్రంతో రాబోతున్నానని నవదీప్ తెలిపారు. ఇంకా ఈ చిత్రానికి పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు ఈ పాటల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంక్రాంతి బరి నుంచి ఈగిల్ ఔట్

- **పోటీపడడం ఇష్టం లేక తప్పకున్న నిర్మాతలు**

తెలుగు చిత్ర పరిశ్రమలో సంక్రాంతి సినిమాల విషయంలో తీవ్ర అనిశ్చితి నెలకొని ఉంది. తెలుగు, తమిళం కలిపి దాదాపు 10 సినిమాలు ఈ సంక్రాంతి పండుగ రోజున విడుదలకు సిద్ధమవడంతో నిర్మాతలతో పాటు ప్రేక్షకుల్లో సైతం ఏం జరుగబోతున్నదనే ఆసక్తి ఏర్పడింది. సినిమాలు ఎవరైనా వాయిదా వేసుకుంటారా అని ప్రతి ఒక్కరూ వేయి కళ్లతో ఎదురు చేశారు. ఈ క్రమంలో ముందుగా దిల్ రాజు ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమాను వాయిదా వేసుకోగా తాజాగా ఈ రోజు రవితేజ నటించిన ఈగల్ సినిమాను వాయిదా వేయనున్నట్లు ప్రకటించారు. అయితే కొద్దిరోజుల క్రితం తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు నేతృత్వంలో కొన్ని రోజులగా చిత్ర నిర్మాతలతో మంతనాలు జరుపుతూ వస్తున్నారు. ఇందులో ఎవరో ఒకరు తమ సినిమాను వాయిదా వేసుకోవాలని, లేదంటే అన్ని సినిమాలకి థియేటర్స్ దొరకటం కష్టం అవుతుందని, ఆ తరువాత ఎవరినీ నిందించ వద్దనీ చెప్పగా ఎవరికీ వారు తాము వెనక్కి తగ్గేది లేదని, అందరమూ సంక్రాంతి తేదీకే ఫిక్స్ అయ్యామని ఆ రోజే విడుదల చేస్తామని భీష్మించుకు కూర్చున్న సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ పోటీ నుంచి రవితేజ తప్పుకుంటున్నట్టుగా తెలిసింది. దీంతో సంక్రాంతికి విడుదలయ్యే సినిమాల విషయంలో కాస్త క్లారిటీ వచ్చింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశం అనంతరం దిల్ రాజు, దామోదర ప్రసాద్, ప్రసన్నకుమార్ లు మాట్లాడుతూ సంక్రాంతికి రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన నిర్మాతలతో మీటింగ్ పెట్టామని, 2023 సంక్రాంతికి మూడు సినిమాలకే ఇబ్బంది అయిందని, ఇప్పుడు 5 సినిమాలు పోటీలో ఉండడంతో నిర్మాతలందరం చర్చించి ఓ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఒక సినిమా వెనక్కి తగ్గితే ఏదో జరిగినట్టు కాదని అన్నారు. 15 రోజుల క్రితం నిర్మాతలతో మీటింగ్ పెట్టి గ్రౌండ్ రియాలిటీ చెప్పామని, ఈ రోజు మరోసారి రిలీజ్ విషయంలో ఉన్న ఇబ్బందులను తొలగించుకునేందుకు తెలంగాణ తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులందరు కలిసి చర్చించామని ఈగల్ సినిమాను పోస్ట్ పోన్ చేసేందుకు హీరో రవితేజ నిర్మాతలు ఒప్పుకున్నారన్నారు. రవితేజ సపోర్ట్ ను చూసి అభిమానులు గర్వపడాలని అన్నారు. రవితేజ, ఈగల్ సినిమా నిర్మాత పీపుల్స్ మీడియా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఫిబ్రవరి 9న ఈగల్ సినిమా విడుదల ఉంటుందని స్పష్టం చేశారు. ఇక ఇప్పుడు సంక్రాంతికి 'హనుమాన్', గుంటూరు కారం', 'సైంధవ్', 'నా సామి రంగ' నాలుగు సినిమాలు మాత్రమే బరిలో ఉండనున్నాయి.




# సంక్రాంతి బరిలో హనుమాన్

## థియేటర్లు ఇవ్వకుండా తొక్కేస్తున్నారన్న నిర్మాత

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'హనుమాన్ '. ఎలాంటి అంచనాలు లేకుండా తెరకెక్కిన ఈ చిత్రం ఒక టీజర్, ట్రైలర్‌తో అందరి దృష్టినీ తమ వైపు తిప్పుకొంది. సంక్రాంతి బరిలో పెద్ద సినిమాలతో పోటీ పడుతోంది. అయితే మూడు పెద్ద సినిమా మధ్య నలిగిపోయే పరిస్థితి ఉంది. ఆశించిన సంఖ్యలో థియేటర్లు దక్కే అవకాశం కనిపించడం లేదు. ఈ నెల 12న విడుదల అవుతున్న 'గుంటూరు కారం' దాదాపు 90 శాతం థియేటర్లను ఆక్యుపై చేసింది. కొన్ని ఏరియాల్లో 'హనుమాన్'కి కనీసం ఒకట్రెండు థియేటర్లు కూడా దొరక్కపోవడం చూస్తుంటే ఈ సినిమాని టార్గెట్ చేశారని నెటిజన్లు భావిస్తున్నారు. వీఎఫ్ఎక్స్ పనులు తదితర కారణాల వల్ల గత ఏడాది రెండుమూడు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కానుంది. కంటెంట్ మీదున్న నమ్మకం బాలీవుడ్‌లో మార్కెట్, అక్కడ దక్కిన థియేటర్లను దృష్టిలో పెట్టుకుని సంక్రాంతి బరి నుంచి వెనకడుగు వేయడం లేదు చిత్ర దర్శకనిర్మాతలు. అయితే ఇప్పటి దాకా తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఉన్న టీమ్ ఇప్పుడిప్పుడే నోరు విప్పుతోంది. తాజాగా నిర్మాత నిరంజన్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో .. తమ సినిమాని కావాలని తొక్కేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 75 సింగిల్ స్క్రీన్లు ఉంటే కనీసం 10 కూడా హనుమాన చిత్రానికి కేటాయించలేదని నిరంజన్ అన్నారు. 'ఉన్న థియేటర్లన్నీ ఒక సినిమా కోసం వార్ వన్ సైడ్ చేయడం అన్యాయమే. 'గుంటూరు కారం' చిత్రాన్ని నైజాంలో దిల్‌రాజు పంపిణీ చేస్తున్నారు. అన్ని థియేటర్లలోనూ తన సినిమానే పడాలన్నది పంపిణీదారుడిగా ఆయన ఆలోచన. మా చిత్రానికి కూడా కొన్ని థియేటర్లు సర్దితే బాగుండేది. రెండు మూడు రోజుల్లో ఈ పరిస్థితి సర్దుబాటు అవుతుందన్న ఆశ ఉంది. అంతగా కాకపోతే సినిమా విడుదలయ్యాక థియేటర్లు వాటంతట అవే పెరుగుతాయన్న నమ్మకం ఉందని అన్నారు. 'హనుమాన్ ' సంక్రాంతికి వచ్చి వెళ్లిపోయే సినిమా కాదని, కనీసం నాలుగైదు వారాలు బాక్సాఫీసు దగ్గర సినిమా ఉంటుందని, అందుకే సంక్రాంతికి పెద్దగా వసూళ్లు రాకపోయినా, ఇబ్బంది లేదని చెబుతున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**